చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

రమణాచార్యుల మరణం విచారకరం
- సీఎం చంద్రబాబు

మంత్రి లోకేష్ సంతాపం

2

# శాస్త్రీయంగా క్రాప్ ప్లానింగ్



- పంటలవారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాలి
- జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లపై దృష్టిపెట్టండి
- ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలి
- డిమాండున్న పంటలను సూచిస్తే రైతులు నష్టపోరు
- పొగాకు, కోకోను కంపెనీలే కొనుగోలు చేసేలా చర్యలు
- మద్దతు ధరకన్నా తగ్గితే.. రైతుల్ని నేరుగా ఆదుకోవాలి
- ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలిడే
- ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి
- మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్
- పంటలు, గిట్టుబాటు ధరలపై ఉప సంఘంతో సమీక్షించిన సీఎం
- రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రులతో చర్చించనున్న చంద్రబాబు

- వివరాలు 2లో...

## ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు

- నేడు ఏడుగురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు
- పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై చర్చ

2

## పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం



- సిందూరం భగ్గుమంటే ఫలితం ఇలానే ఉంటుంది
- ఉగ్రదాడులకు పాక్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- ప్రధాని మోదీ హెచ్చరిక
- 108 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభం

14

## కుంకీ ఏనుగులు రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు శుభాభినందనలు

- మంత్రి నారా లోకేష్





2

## సర్క్యులర్ ఎకానమీలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

- 2047 నాటికి 2 ట్రిలియన్లకు చేరటం ఖాయం
- నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ మన రాష్ట్ర విధానం
- మరో ఆరు నెలల్లో సర్క్యులర్ ఎకానమీ పై రూట్ మ్యాప్ సిద్ధం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

4

## జగన్‌వి పచ్చి అబద్ధాలు, కారుకూతలు

- ఉర్సాకు రూపాయికే భూములంటూ మతిలేని మాటలు
- నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- లేకపోతే జగన్ రెడ్డి రాజీనామా చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి సవాల్
- వైసీపీ మనుగడ కోసమే ప్రెస్ ముందుకు జగన్ రెడ్డి: నక్కా ఆనంద్ బాబు

3



- జోరుగా అమరావతి, పోలవరం పనులు
- ఆ కడుపు మంటతోనే విషం చిమ్ముతున్నారు

## రేషన్ కార్డుల దరఖాస్తుకు గడువు లేదు



- ఇది నిరంతర ప్రక్రియ, ఆందోళన వద్దు
- కొత్త కార్డులు..మార్పులు, చేర్పులకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రైస్ కార్డులు
- మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ

4

## తాగునీటి కోసం సాగర్ కుడి కాలువకు నీరు విడుదల

- మంత్రి నిమ్మల

3


## జగన్‌రెడ్డిని వణికిస్తున్న లిక్కర్ స్కాం

- ఏ తప్పూ చేయకపోతే డిజిటల్ పేమెంట్లు ఎందుకు రద్దు చేసినట్లు?
- జగన్ హయాంలో మద్యం తయారీదారులు డిస్టిలరీలను నష్టాల్లో నడిపారా?
- అసలు దొంగ ఎవరంటే...భుజం తడుముకున్న జగన్ వైనం
- ప్రజలు తీర్పు వెల్లడైన రోజును వెన్నుపోటు దినంగా జగన్ పరిగణించడం సబబా?
- జగన్‌రెడ్డికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కౌంటర్

5

# శాస్త్రీయంగా క్రాప్ ప్లానింగ్

- పంటలవారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాలి
- జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లపై దృష్టిపెట్టండి
- ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలి
- డిమాండున్న పంటలను సూచిస్తే రైతులు నష్టపోరు
- పొగాకు, కోకోను కంపెనీలే కొనుగోలు చేసేలా చర్యలు
- మద్దతు ధరకన్నా తగ్గితే.. రైతుల్ని నేరుగా ఆదుకోవాలి
- ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలిడే
- ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి
- మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్
- పంటలు, గిట్టుబాటు ధరలపై ఉప సంఘంతో సమీక్షించిన సీఎం
- రైతాంగ సమస్యపై కేంద్ర మంత్రులతో చర్చించనున్న చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పంటల సాగు అనేది జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని, ఇందుకు సంబంధించి పంటలవారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్-సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. అలాగే కేవలం డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా పోకుండా ఉంటారన్నారు. క్రాప్ ప్లానింగ్ అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలన్నారు. కమిటీలోకి కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రామానాయుడును సభ్యులుగా తీసుకున్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.

**అవసరాన్నిబట్టి ప్రభుత్వం ద్వారా కోకో కొనుగోళ్లు**

రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ.500కు కంపెనీల ద్వారా కొనుగోలు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని... అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు జరపాలని చెప్పారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు.

**హెచ్‌డీ బర్లీ పొగాకు నిల్వల వివరాల నమోదు**

సుమారు 20,000 మిలియన్ కేజీలమేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్డీ బర్లీ పొగాకు నిల్వలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఉండడానికి ఈ ఏడాది హెచ్‌డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతుల దగ్గర హెచ్డీ బర్లీ రకం పొగాకు నిల్వలు ఎంత ఉన్నాయనే దానిపై యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు సేకరించాలని చెప్పారు. టొబాకో బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోలు వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు హెచ్డీ బర్లీ, వైట్ బర్లీ రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య మంత్రికి లేఖ రాశారు. అలాగే ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సీఎం తెలిపారు.

**మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోలు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అయితే పాతనిల్వలు కంపెనీల దగ్గర మిగిలి పోవడంతో కొత్తగా కొనుగోలు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సీఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోలు మందగించాయని... ప్యూర్ జ్యూసెస్‌కు జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అలాగే మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు... తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వరి, టొమాటా రైతుల సమస్యపైనా చర్చ**

టొమాటో పంట గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి... రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిచిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదండ్ల మనోహర్, గొట్టిపాటి రవి, రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



## రమణాచార్యుల మరణం విచారకరం

### సీఎం చంద్రబాబు

(అమరావతి), చైతన్య రథం: మూడున్నర దశాబ్దాలపాటు అప్పన్న సేవలో తరించిన ప్రధాన అర్చకులు రమణాచార్యుల మరణించడం విచార కరమని సీఎం చంద్రబాబు అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పుడుతూ -సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రధానార్చకులుగా రమణాచార్యులు పవిత్రమైన సేవలు అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. రమణా చార్యులు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. భక్తికి, బల సంపన్నతకు, నమ్మకానికి ప్రతి రూపమైన ఆంజనేయుడు అన్నివేళలా మనకు అండగా నిలిచి,మనం చేపట్టే పనులలో విజయాలను కలిగించాలని కోరుకుంటున్నా. భక్తులందరికీ హను మజ్జయంతి శుభాకాంక్షలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు

### నేడు ఏడుగురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు

### పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై చర్చ

అమరావతి:(రెండ్రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు చంద్రబాబు హాజరుకానున్నారు. డిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం, బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు.

**సీఎం ఢిల్లీ పర్యటన షెడ్యూల్..**

శుక్రవారం ఉదయం 10 గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ, ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశమవుతారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరవుతారు. రాత్రి 9 గంటలకు సీఎం చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మర్యాదపూర్వకంగా కలుస్తారు. 24న భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరవుతారు.

## మంత్రి లోకేష్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ,అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ, నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమ సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానన్నారు.

## కుంకీ ఏనుగులు రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు శుభాభినందనలు

### - మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఏనుగుల గుంపులను తరిమికొట్టి, రైతుల బాధలను తీర్చేందుకు కుంకీ ఏనుగులను ఇవ్వాల్సిందిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరిక మేరకు కర్ణాటక ప్రభుత్వం నాలుగు కుంకీ ఏనుగులను ఏపీ అప్పగించిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు రావడంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అభినందలు తెలియజేశారు. అలాగే అవసరమైతే మరిన్ని కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా లోకేష్ స్పందించారు.

ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రైతుసోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. రైతాంగం ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవచూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలు అంటూ ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

## సింహాచలం ఆలయ ప్రధానార్చకుడి మృతిపై

### మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి(చైతన్యరథం): సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు ఇరగవరపు రమణాచార్యులు (58) మృతిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కన్నుమూయడం బాధ కలిగించిందన్నారు. స్వామి సేవలో పరమపదించిన ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. రమణాచార్యులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జగన్‌వి పచ్చి అబద్ధాలు, కారుకూతలు

- ఉర్సాకు రూపాయికే భూములంటూ మతిలేని మాటలు
- నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- లేకపోతే జగన్ రెడ్డి రాజీనామా చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి సవాల్
- వైసీపీ మనుగడ కోసమే ప్రెస్ ముందుకు జగన్ రెడ్డి: నక్కా ఆనంద్ బాబు
- జోరుగా అమరావతి, పోలవరం పనులు
- ఆ కడుపు మంటతోనే విషం చిమ్ముతున్నారు

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌రెడ్డి దిగజారి అబద్ధాలు వల్లెవేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నక్కా అనందబాబు ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి, ఆనందబాబు మాట్లాడారు.

**అభివృద్ధి రేటులో రెండో స్థానం**

సోమిరెడ్డి మాట్లాడుతూ జగన్ మాట్లాడిన దాంట్లో ఒక్కటి కూడా నిజం లేదన్నారు అన్ని అబద్దాలే. మినిస్ట్రీ ఆఫ్ స్టాటస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ నివేదిక ప్రకారం ఏపీ 8.21 శాతం గ్రోత్ రేటుతో ఇండియాలో రెండో స్థానంలో ఉంది. 9.69 శాతం గ్రోత్ రేటుతో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది. 11 నెలల్లో ఏపీ సాధించిన విజయం ఇది. జగన్ రెడ్డి గ్రోత్ రేటు ఘోరంగా పడిపోయిందని పచ్చి అబద్దాలు మాట్లాడటం దారుణం. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా దిగజారి మాట్లాడటం సిగ్గుచేటు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. మద్యపాన నిషేధం అని చెప్పి కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశాడు. మద్యాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారాలు మోపాడు. ఆ అప్పులకు వడ్డీలను నేడు కూటమి ప్రభుత్వం కడుతోందని సోమిరెడ్డి తెలిపారు.

**రూపాయికే భూములంటూ కారుకూతలు**

కూటమి పాలనలో ఇండస్ట్రీయల్ ప్రమోషన్ బోర్డు ఆరు సార్లు సమావేశమైన ఫలితంగా రూ. 4,95,000 కోట్ల పెట్టుబడులతో 4,55,000 ఉద్యోగాలు వస్తున్నాయి. ఇది ఎస్ఐపీబీలో ఆమోదం పొందాయి. మొత్తం రూ. 6 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా అందులో రూ.3,19,000 కోట్లు రాయలసీమలో వస్తున్నాయి. ఇవి జగన్‌కు



కనిపించవా? అసలు పరిశ్రమల రాక జగన్‌కు ఇష్టం లేదు. మంచి కంపెనీలకు భూములు ఉచితంగా ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ జగన్ 99 పైసలు, రూపాయి, ఇడ్లీ, వడ రేటుకే ఉర్సాకు భూములు ఇచ్చారని కారుకూతలు కూస్తున్నాడు. విశాఖ ఐటీ పార్క్ లో 3.5 ఎకరాలు ఎకరా రూ.1 కోటి చొప్పున అలాగే మరోచోట 56.30 ఎకరాలు రూ. 50లక్షల చొప్పున ఉర్సాకు కేటాయించారు. ఇది తెలుసుకోకుండా.. బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో విశ్రాంతి తీసుకుంటూ.. అప్పుడప్పుడు ఏపీకి వచ్చి సొల్లు కబుర్లు చెప్పి జగన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

ఇడ్లీ, వడ రేటుకు ఉర్సాకు భూములు ఇస్తే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. అది నిజం కాకపోతే జగన్ రెడ్డి యలహంక నుండి వచ్చి పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. వ్యవస్థలను సర్వనాశనం చేసి, పంచాయతీరాజ్‌ను భ్రష్టుపట్టించిన జనగ్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత ఉందా? 14, 15 ఆర్థిక సంఘం నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, కేంద్ర నిధులను దారిమళ్లించి, దోచుకుని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. మద్యం అక్రమాల్లో దోషులు కటకటాల పాలవుతుంటే జగన్‌కు నిద్ర పట్టడం లేదు. జగన్ పాలనలో కల్తీ మద్యం తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అబద్ధాలను పదే పదే చెబితే ప్రజలు నమ్ముతారనుకోవడం జగన్ పిచ్చితనం. వ్యవస్థలను తాకట్టు పెట్టిన జగన్ నీతి సూత్రాలు చెబుతుంటే వినలేకపోతున్నాం. 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన మీకు ఇప్పుడు విద్యుత్ గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది? కొనసాగించి ఉంటే రెండేళ్లలో పూర్తి కావాల్సిన అమరావతిని ఆపేశారు. జగన్ రెడ్డి తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓబులాపురం స్కాం జరిగింది. నేడు శిక్ష అనుభవిస్తున్నారు. తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పదు. 2014-19లో ఇరిగేషన్‌లో రూ.63,000 కోట్లు మేము ఖర్చు చేస్తే.. జగన్ రెడ్డి కేవలం రూ. 23,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడు. అన్ని వ్యవస్థలను నాశనం చేశాడు. కేంద్ర స్కీమ్‌లను మూసేసి రైతులను కూడా తీవ్ర నష్టపరిచాడు. నేడు సిగ్గులేకుండా గంటలు గంటలు అబద్ధాలు మాట్లాడుతున్నాడని సోమిరెడ్డి మండిపడ్డారు.

**మనుగడ కోసమే: అనందబాబు**

నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ..వైసీపీ మనుగడకోసం జగన్ రెడ్డి ప్రెస్ ముందుకు వచ్చాడని విమర్శించారు. జగన్ ప్రెస్ మీట్‌లో తాను ఎక్కడికీ పోలేదు, గెస్ట్ ఆర్టిస్టుగా అప్పుడప్పుడు వచ్చిపోతాను, పార్టీ ఉంటుంది, భయపడవద్దు అని నేతలకు చెప్పినట్లు ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు 8.2 శాతంతో రెండో స్థానంలో ఉందని చెబుతుంటే జగన్‌కు ఇది కనిపించడం లేదా?



చంద్రబాబు నాయుడిని విమర్శించి తన ఉనికిని నిలబెట్టుకోవడానికి ప్రెస్ మీట్ పెట్టినట్లు ఉంది. తన హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి, పోలవరం బాగుపడుతుంటే చూడలేక మళ్లీ విషం చిమ్ముతున్నాడు. 72 శాతం పూర్తైన పోలవరాన్ని ఒక్క శాతం కూడా పూర్తి చేయకుండా, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి నాశనం చేశాడు. నేడు రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసి డయాఫ్రమ్ వాల్ తిరిగి నిర్మిస్తున్నాం. అమరావతిని అసెంబ్లీ సాక్షిగా అంగీకరించి అధికారంలోకి వచ్చాక మూడు ముక్కలాట ఆడి విచ్ఛిన్నం చేశాడని ఆనందబాబు దుయ్యబట్టారు.

**ఏడాదిలో జగన్ అమలు చేసిన హామీలెన్ని**

సిగ్గులేకుండా మైనింగ్‌పై జగన్ మాట్లాడుతున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పటి నుండి మైనింగ్ పాపాలకు ఆద్యుడు జగన్ రెడ్డే. ఓబులాపురం మైనింగ్ పాపంలో జగన్ హస్తం కూడా ఉంది. అధికారంలోకి వచ్చాక కొండలు, గుట్టలు, ఇసుక, గ్రానైట్ అని దేన్నీ వదలకుండా దోచుకున్నాడు. సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదని చెప్పడానికి తాను అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో ఏన్ని హామీలు అమలు చేశాడు? మేము పింఛన్ పెంచి ఇచ్చాం, తాను పింఛన్ పెంచుతానని చెప్పి మోసం చేశాడు. మొదటి విడతలో కోటి గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇచ్చాం. వచ్చే నెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. చెప్పిన పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. జగన్ రెడ్డి పాలనలో ఒక్క గుంత కూడా పూడ్చలేదు, నేడు రూ.1500 కోట్లు ఖర్చు చేసి రోడ్లు మరమ్మత్తు చేశాం. ఇన్ని కనిపిస్తున్నా.. ఏమీ చేయలేదని మాట్లాడటానికి సిగ్గుండాలని ఆనందబాబు ధ్వజమెత్తారు.

**పాపాలు చేశారు కాబట్టే జైలుకు**

రెండున్నర గంటల ప్రెస్ మీట్ అంటే జనం నవ్వుకుంటున్నారు. విజయసాయిరెడ్డిని చంద్రబాబుకు అంటగడుతున్నారు. అసలు ఏ 1 జగన్ రెడ్డి, ఏ 2 విజయసాయిరెడ్డి. వారిద్దరే జైలుమెట్‌లు. తండ్రి వైఎస్ అధికారంలో ఉన్నప్పుడు జగన్ చేసిన పాపాలకు ఐఏఎస్‌లు జైలుకు వెళ్లారు. జగన్ అధికారంలోకి వచ్చాక కొంతమంది అధికారులు అహంభావంతో చేసిన పనులకు వారు జైలుకు వెళ్లారు. లక్షలాది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నవారు, ఒక మహిళను అకారణంగా అరెస్ట్ చేసిన పాపాలకే నేడు శిక్ష అనుభవిస్తున్నారు. జగన్ రెడ్డికి దోచిపెట్టిన ఐఏఎస్, ఐపీఎస్‌లే నేడు శిక్ష అనుభవిస్తున్నారు. ఇతరులపై ఉమ్మివేయాలని చూస్తే అది జగన్ ముఖంపైనే పడుతుంది. జగన్ చేసిన విద్రోహాలను సరిచేయడానికి సంవత్సరం సరిపోతుంది. అయినా ప్రభుత్వం వెనుకంజ వేయకుండా ముందుకు వెళుతోంది. ప్రజలు స్పష్టంగా చూస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. పీ 4 మోడల్‌తో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పోలవరం, అమరావతిని పూర్తి చేస్తాం. జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు కళ్లల్లో కారం పెట్టినట్లు ఉండి అబద్ధాలతో విషం చిమ్ముతున్నారు. ప్రజలు ఇది గమనించాలని ఆనందబాబు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

*- మంత్రి నాదెండ్ల మనోహర్*

విజయవాడ (చైతన్యరథం): వినియోగదారులు ఏ సమయంలో అయినా రేషన్ సరుకులు తీసుకునే విధంగా చౌక ధర దుకాణాలు (రేషన్ షాపులు) అందుబాటులో ఉండాలని పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన విజయవాడ కానూరు సివిల్ సప్లై బిల్డింగ్ లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చౌక దుకాణాల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంటింటికి సన్న బియ్యం ఇస్తామని పైలెట్ ప్రాజెక్టు అంటూ ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. అంతే కాకుండా ఇంటి వద్దకే బియ్యం అంటూ ఎండీయూ వాహనాలు తీసుకువచ్చి ప్రభుత్వంపై ఆర్థిక భారం మోపిందన్నారు. గతంలో డోర్ డెలివరీ అన్నారే తప్ప.. ఏ ఒక్కరికీ ఇంటికి వెళ్లి సరుకులు ఇవ్వలేదు. సందు చివర పెట్టి.. అందరినీ రమ్మంటున్నారు. ఆరోజు తీసుకోకపోతే.. వెళ్లిపోయే వారు. ఎండీయూ వాహనాలను తొలగించడం ద్వారా రేషన్ మాఫియాను అరికట్టకలిగాం. ప్రతినెల ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ సరుకులు వారి ఇంటి వద్దనే అందించాలన్నారు. జూన్ 1తేదీ నుంచి చౌకధరల దుకాణాల నుంచి రేషన్ సరుకులు అందించాలన్నారు. వినియోగదారుని దృష్టిలో పెట్టుకుని సేవ భావంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి రేషన్ షాపు వద్ద సీసీ కెమెరా విధిగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 30 వేల మందితో అతిపెద్ద కుటుంబంగా



రేషన్ దుకాణదారులతో సివిల్ సప్లై కార్పొరేషన్‌కు అనుబంధం ఉందన్నారు. కార్డుదారులకు ఇబ్బందులు తప్పించడానికి వారు కోరినప్పుడు కోరిన విధంగా కోరిన సమయంలో రేషన్ తీసుకునే వెసులుబాటు రేషన్ దుకాణం ద్వారానే సాధ్యమని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో సాహసోపేతంగా ఎండీయూ వ్యవస్థని రద్దు చేశారని గుర్తు చేశారు. రేషన్ పంపిణీ లో సాంకేతికతని జోడించి తద్వారా రేషన్ పంపిణీ మరింత సులభతరం చేస్తామని స్పష్టం చేశారు. ఒక ప్లానింగ్ ప్రకారం రేషన్ షాపు వద్ద ఎక్కువ మంది జనాలు నిలబడకుండా రేషన్ పంపిణీ చేయడానికి డీలర్లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పంపిణీ సక్రమంగా జరగడానికి వీలుగా కార్డుదారులకి గతంలో కంటే మెరుగైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ డీలర్లు వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించిన డీలర్లపై కఠినమైన చర్యలు తీసుకొని పంపిణీ బాధ్యతలను వీఆర్వోలకు అప్పగిస్తామని హెచ్చరించారు. డోర్ డెలివరీ చేసే కార్డుదారులకు సంబంధించి ఇంటి వద్ద రేషన్ ఇవ్వడానికి కాటా తో సంబంధం లేకుండా ఈపాస్ లోనే వాళ్ళకి సరుకులు అందే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. తక్కువ తూకం ఇచ్చినా, ఎక్కువ ధరలు వసూలు చేసినా అలాంటి డీలర్లను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిషనర్ సౌరబ్ గౌర్ , ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్స్ సంక్షేమ వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం సాగర్ కుడి కాలువకు నీరు విడుదల

**- మంత్రి నిమ్మల వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): వేసవి కాలం దృష్ట్యా చెరువులను నింపుకోవడానికి కేఆర్ఎంబి ద్వారా నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి గురువారం మధ్యాహ్నం నుండి నీరు విడుదల చేయించామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాగర్ కుడి కాలువ కింద ఉన్న పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని 447 మంచి నీటి చెరువులను ఈ నీటితో నింపనున్నామని పేర్కొన్నారు. కేవలం తాగు నీటి అవసరాలకే వినియోగించుకునేలా ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు క్రాప్ హాలిడేల అనంతరం నాగార్జున సాగర్ ఆయకట్టుకు సాగు నీరు అందించి పుష్కలంగా పంట పండించామని, నేడు తాగు నీటి అవసరాలను సైతం తీర్చేలా ప్రణాళికాబద్ధంగా నీరందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## సర్క్యులర్ ఎకానమీలో

# రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

- 2047 నాటికి 2 ట్రిలియన్లకు చేరటం ఖాయం
- నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ మన రాష్ట్ర విధానం
- మరో ఆరు నెలల్లో సర్క్యులర్ ఎకానమీ పై రూట్ మ్యాప్ సిద్ధం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



విజయవాడ (చైతన్యరథం): 2047 నాటికి సర్క్యులర్ ఎకానమీ 2 ట్రిలియన్‌లకు చేరుకోవడం ఖాయమని, 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్‌పై సర్క్యులర్ ఎకానమీ థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో రెండు రోజుల వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యులర్ ఎకానమీలో మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ స్థానంలో నేడు మన రాష్ట్రం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానం లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్‌మెంట్ లో భాగంగా సర్క్యులర్ ఎకానమీ పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యులర్ ఎకానమీ ని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు.

ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమీ పై ముందుగానే విజన్‌తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. మన ప్రకృతి మనకు అందించిన ఖనిజ సంపద మనం తవ్వి వాడే కొద్దీ ఒక దశ దాటిన తరువాత తరిగిపోతుందని, కాని ఆ ఖనిజ వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే ఆలోచనే సర్క్యులర్ ఎకానమీ అని వివరించారు. రీసైక్లింగ్ కు సంబంధించిన నిబంధనలు గతంలోనే ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించామని, నేడు వాటి అమలుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిబంధనలు అభివృద్ధి సాధించడానికే కాని ఇబ్బందులు పెట్టడానికి కాదన్నారు. రీసైక్లింగ్ ను సక్రమంగా వినియోగిస్తే వ్యర్థాల నుండి సంపద సృష్టి జరుగుతుందన్నారు.

ఏపీపీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యర్థాలను పునర్ వినియోగం లోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు, పర్యావరణ పరిరక్షణకు, ఉపాధి కల్పనకు రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించి అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సర్క్యులర్ ఎకనమీ ద్వారా కొత్త పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్ దోహదపడుతుందన్నరు. వర్క్ షాపునకు దేశంలోని పలు ప్రాంతాల నుండి పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, బ్యాంకర్లు హాజరవడం హర్షనీయమన్నారు. పరిశ్రమలలో వ్యర్థాలు రాకుండా చేయడం ఒక ఎత్తు అయితే ఆ వ్యర్థాలను పునర్ వినియోగం చేయడం మరొక ఎత్తు అని అన్నారు. సర్క్యులర్ ఎకానమీ పై ఏపీ ప్రభుత్వం ఒక పాలసీ తీసుకరానుందన్నారు. ఎలక్ట్రానిక్, బ్యాటరీలు, పాత వాహనాలను రీ సైక్లింగ్ చేసే సమగ్ర ప్రణాళిక ప్రస్తుతం మన రాష్ట్రంలో అందుబాటులో లేదని, అలాగే వ్యర్థాలు ఎంత ఉత్పత్తి అవుతున్నాయి అన్న అంచనా కూడా లేదన్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ తయారు చేందుకు రూ. 500 కోట్ల రూపాయలతో రిలయన్స్ కంపెనీ ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేస్తుందన్నారు.

కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటిరీయల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హోల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు, జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో ప్రజలు మమేకం కావాలి

**- డిప్యూటీ సీఎం పవన్**



విజయవాడ (చైతన్యరథం): ప్రకృతితో కలిసి జీవించే విధానాన్ని ప్రజలు అలవర్చుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అంతర్జాతీయ బయో డైవర్సిటీ డే సందర్భంగా విజయవాడలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకృతితో ప్రజలు మమేకం కావాలన్నారు. చెట్లు తొలగించడం కాదని.. మొక్క నాటడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రకృతి నుంచి తీసుకోవడమే కాదు.. ఇవ్వడానికి కూడా అలవాటు పడాలన్నారు. సహజంగా పెరిగిన మొక్కలు మనకు అవసరం కాకపోవచ్చని.. కానీ ఇవి జీవవైవిధ్యానికి తోడ్పడతాయని వివరించారు. మన పెరట్లో ఏం చేయగలం.. జీవ వైవిధ్యానికి ఎలా తోడ్పడగలమో ఆలోచించాలని సూచించారు.

## జాతీయ ఎడ్ల పందెం పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఉగ్ర, నజీర్, శాప్ ఛైర్మన్ రవినాయుడు



కనిగిరి (చైతన్యరథం): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గుంటూరు మాజీ కార్పొరేటర్ పోంపల్లి మాలకొండయ్య ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పాలేటిగంగలో గురువారం నిర్వహించిన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లపందెం పోటీలకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. సందర్భంగా ఎడ్ల పందేలను వీక్షించి పోటీల్లో పాల్గొన్న ఎడ్ల యజమానులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం రైతులను, పశు పోషకులను ఉద్దేశించి శాప్ ఛైర్మన్ ప్రసంగించారు.

# రేషన్ కార్డుల దరఖాస్తుకు గడువు లేదు

**- ఇది నిరంతర ప్రక్రియ, ఆందోళన వద్దు**

**- కొత్త కార్డులు..మార్పులు, చేర్పులకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు**

**- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రైస్ కార్డులు**

**- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ**



విజయవాడ (చైతన్యరథం): నూతన రేషన్ కార్డుల దరఖాస్తు, మార్పులు చేర్పులకు గడువు లేదు.. అర్హత ఉన్న వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు దరఖాస్తు, మార్పులు చేర్పులకు సంబంధించి గడువు అంటూ ఏమీ లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రైస్ కార్డులు అందిస్తాం అన్నారు. కొత్త రైస్ కార్డుల జారీలో ఎక్కడా ఎటువంటి జాప్యం లేదు. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కొత్త కార్డులు అందరికీ ఉచితంగా ఇస్తున్నాం. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టమన్నారు. గత రెండేళ్ల నుంచి వీటిని మార్చే అవకాశం రాలేదన్నారు. ఈకెవైసీ తప్పని సరి అని కేంద్రం స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్డును ఈకేవైసీ చేశాం. దేశంలో 95శాతం ఈకేవైసీ పూర్తిచేసుకున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. 4,24,59,028 మందికి ఈకేవైసీ పూర్తి అయ్యింది. 22,59,498 మందికి మాత్రమే ఈకేవైసీ పూర్తికాలేదు. అనేక మంది అప్లికేషన్లు ఇస్తున్నారు. దీంతో సర్వర్ స్లో కావడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఐదు లక్షల అప్లికేషన్లు వచ్చాయి. అరవై వేల మంది కొత్త రైస్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారు.. ఉన్న కార్డు నుంచి తొలగింపు కోసం 44వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.. అడ్రస్‌ల మార్పులు కోసం 12,500 మంది ధరఖాస్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయానికి రైస్ కార్డుల డేటాను అనుసంధానం చేశామన్నారు. గత పదిహేను రోజులుగా ప్రజలు కొంత ఇబ్బందులు పడిన మాట వాస్తవం. సర్వర్ డౌన్ కావడం, సచివాలయాల్లో అప్లికేషన్లు పూర్తిగా తీసుకోలేక పోవడం వంటి వాటితో ఇబ్బంది కలిగిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సాంకేతికపరమైన లోపాల వల్ల ఇబ్బంది కలిగినందుకు ప్రజలకు క్షమాపణ చెబుతున్నాం. మూడు రోజులుగా కమిషనర్, ఇతర అధికారులు ఖాళీ లేకుండా పని చేస్తూ..అందరితో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు ఎవరూ ఆందోళన చెందకండి.. మార్పులు చేసే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. కార్డుదారుల సమాచారం డేటా బేస్ లో పెట్టి.. ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తాం అని స్పష్టం చేశారు.

**మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదు..**

**పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదు.**

రైస్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించి మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదు అని మంత్రి తెలిపారు. పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదు అన్నారు. వాటితో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కొన్ని ప్రాంతాలలో ఈ కారణాలతో దరఖాస్తులు వెనక్కి ఇస్తున్నట్లు తెలిసింది. ఇక అలా చేయవద్దని ఆదేశాలిచ్చామన్నారు. కార్డులో కొత్తగా పేర్లు ఎక్కించాలన్నా కూడా పరిశీలించి వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఒక పేరు తొలగించాలంటే.. తప్పకుండా డాక్యుమెంట్ ప్రూఫ్ ఉండాలి. పేరు తొలగింపు సంబంధించి డెత్ కేసులకు మాత్రమే ప్రస్తుతం పరిమితం చేస్తున్నామన్నారు. ప్రజలు ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉంటే.. వారి రేషన్ కార్డులు సరైన కారణం ఉంటే డిలీట్ చేసేందుకు ఆప్షన్ ఇస్తున్నాం.

మహిళలు, స్త్రీలతో పాటు, ట్రాన్స్ జెండర్స్ కు కూడా అవకాశం కల్పించాం. కుటుంబ సభ్యుల్లో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ మార్పులు కూడా చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో మాకు వస్తున్న ఫీడ్ బ్యాక్ ను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్పులు చేస్తున్నట్టు వివరించారు. రైస్ కార్డు సరెండర్ చేయాలనుకుంటే.. కుటుంబం మొత్తం కలిపి చేయవచ్చు అని తెలిపారు. కానీ కొంతమంది ఆ కార్డులో వ్యక్తులను మాత్రమే తొలగించాలని చూస్తున్నారు.. అది ఇప్పుడే సాధ్యం కాదు అన్నారు. వారం రోజుల్లో దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటాం. సర్వర్ సమస్యలతో చాలాసార్లు ఇబ్బందులు పడుతున్నారు త్వరలోనే దీనిని సరి చేసి.. మెరుగైన సేవలు అందిస్తాం. ఈకెవైసీ, ఆధార్ సీడింగ్ లో మార్పులు, రైస్ కార్డు సరెండర్ చేసుకునే అవకాశాలు వాట్సప్ ద్వారా చేసుకునేలా విధంగా సేవలు అందిస్తామన్నారు. వాట్సప్ ద్వారానే మెరుగైన సేవలు అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్ కూడా పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిని వణికిస్తున్న లిక్కర్ స్కాం

- ఏ తప్పూ చేయకపోతే డిజిటల్ పేమెంట్లు ఎందుకు రద్దు చేసినట్లు?
- మాజీ ముఖ్యమంత్రి చెప్పిన చిన్న గీత-పెద్ద గీత కథనం హాస్యాస్పదం
- జగన్ హయాంలో మద్యం తయారీదారులు ప్రజోపయోగం కోసం డిస్టిలరీలను నష్టాల్లో నడిపారా?
- అసంబద్ధ వాదనలతో తనలోని భయాన్ని బయటపెట్టుకున్న జగన్
- అసలు దొంగ ఎవరంటే...భుజం తడుముకున్న జగన్ వైనం
- ప్రజలు తీర్పు వెల్లడైన రోజును వెన్నుపోటు దినంగా జగన్ పరిగణించడం సబబా?
- జగన్‌రెడ్డికి మంత్రి సత్యకుమార్ కౌంటర్




అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తులో బయటపడుతున్న వాస్తవాలు చూసి జగన్‌రెడ్డిలో వణుకు మొదలయిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గురువారంనాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు గంటలకు పైగా విలేకరుల సమావేశంలో చేసిన పలు వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. జగన్‌రెడ్డి అసంబద్ధ వ్యాఖ్యలు, విశ్లేషణలు ఆయన హయాంలో జరిగిన లిక్కర్ కొనుగోలు, అమ్మకాలపై ప్రస్తుతం కొనసాగుతున్న విచారణ పరిణామాల పట్ల ఆయనలో నెలకొన్న తీవ్ర భయాందోళనను స్పష్టం చేశాయని మంత్రి అభిప్రాయపడ్డారు.

### డిజిటల్ పేమెంట్లు ఎందుకు రద్దు చేశారు?

అప్పటి లిక్కర్ అక్రమాలకు సంబంధించి ఆరోపణలకు గురైన పలువురు జగన్ సన్నిహితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో జగన్‌రెడ్డి తీవ్రంగా కలత చెంది ముందు ముందు తన పరిస్థితి ఏమిటనే విషయం గురించి భయపడుతున్నారనే విషయాన్ని విలేకరుల సమావేశంలో చెప్పకనే చెప్పారని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం లిక్కర్ విషయంలో ఎటువంటి తప్పూ చేయలేదని చెప్పడానికి వ్యర్థ ప్రయత్నం చేసిన జగన్‌రెడ్డి లిక్కర్ విక్రయాలకు సంబంధించి కొనుగోలు దారుల నుంచి డిజిటల్ పేమెంట్లను రద్దు చేసి, మ్యానువల్ పేమెంట్ల ద్వారా అమ్మకాలెందుకు చేశారనే అతి ముఖ్యమైన విషయాన్ని మాత్రం వివరించలేదని... దీంతో ఆయన అవలంబించిన దోపిడీ విధానాన్ని అంగీకరించినట్లయ్యిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ విధానం ద్వారా మద్యం ఆదాయం ప్రభుత్వ ఖాతాలోకి రాకుండా వైసీనీ పెద్దలు భారీగా దోచుకున్నారనేది వాస్తవ మన్నారు. మాజీ ముఖ్యమంత్రి నంగనాచిలా మాట్లాడటాన్ని ప్రజలు అంగీకరించబోరని మంత్రి అన్నారు.

తమ ప్రభుత్వం మద్యపానాన్ని అదుపుచేయడానికి అవలంబించిన విధానాల ద్వారా మద్యం తయారీదారులు ఎట్టి లాభాలు లేకుండా వ్యాపారం చేశారని, అలాంటి పరిస్థితుల్లో వారు లంచాలు ఎలా ఇస్తారని ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన జగన్‌రెడ్డి వ్యాఖ్యానించడం పూర్తి విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. దీని అర్థం...ఆ ఐదేళ్లూ మద్యం తయారీదారులు ప్రజల కోసం డిస్టిలరీలను నష్టాల్లో నడిపినట్లా అని జగన్‌రెడ్డిని మంత్రి నిలదీశారు. ఇటువంటి అసంబద్ధ వాదనలతో జగన్ రెడ్డి ప్రజల ముందు చులకనయ్యారని ఎత్తి చూపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ అవకతవకల్ని తక్కువ చేసి చూపడానికి తమపై ఒక లేనిపోని కేసును బనాయించారంటూ జగన్‌రెడ్డి చేసిన చిన్నగీత-పెద్ద గీత వాదనను మంత్రి సత్యకుమార్ యాదవ్ కొట్టేశారు. జగన్ హయాంలోని లిక్కర్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వారు ఇస్తున్న వాంగ్మూలాల విశ్వసనీయతపై జగన్ రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, అవి ఆయనలో నెలకొన్న భయాల్ని స్పష్టంగా వెల్లడించాయని మంత్రి అన్నారు. తన హయాంలో బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉంటూ ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు అడ్డగోలుగా వ్యవహరించిన వాసుదేవరెడ్డి, దీర్ఘకాలంపాటు జగన్‌కు సన్నిహితంగా మెలిగిన విజయసాయిరెడ్డి, మరో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిల వాంగ్మూలాల విశ్వసనీయతను ప్రశ్నించిన జగన్‌రెడ్డి, లిక్కర్ స్కాంలో ఇతర ప్రధాన పాత్రధారులైన ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహనరెడ్డి సచ్ఛీలురని కితాబివ్వడం జగన్‌లో నెలకొన్న ఆందోళనకు, ద్వంద్వ ప్రమాణాలకు అద్దంపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో ఉందంటూ పలువురు ఉన్నత ఐపియస్ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేయటాన్ని తీవ్రంగా విమర్శించిన జగన్‌రెడ్డి...మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును 53 రోజుల పాటు జైలుకు పంపడం, మాజీ డిజిపి స్థాయి ఐపియస్ అధికారి ఎ.బి. వెంకటేశ్వరరావును పలు వేధింపులకు ఎందుకు గురిచేశారని, తనకో న్యాయం ఇతరులకు మరో న్యాయమా అని మంత్రి నిలదీశారు.

### ప్రజా తీర్పు వెన్నుపోటా

2024లో జరిగిన ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలిచ్చిన భారీ తీర్పు గత ఏడాది జూన్ 4న వెల్లడయ్యిందని, దాంతో రాష్ట్రంలో ఐదేళ్లపాటు నెలకొన్న చీకటి వీడిందని, అలాంటి పవిత్రమైన రోజును వచ్చే నెలలో వెన్నుపోటు దినంగా జరుపు కుంటామని మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన ప్రకటన ఆయన ప్రజాస్వామ్య వ్యతిరేక మానసికతకు మరోసారి అద్దంపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆక్షేపించారు. ప్రజాతీర్పు వెల్లడైన రోజుకు, తదనంతరం ప్రభుత్వం ఏర్పాటైన రోజుకు మధ్య ఉన్న తేడా తెలియని అవివేకి జగన్‌రెడ్డి అని మంత్రి ధ్వజమెత్తారు. ఈ నిర్ణయాన్ని వైసీపీ వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### జగన్ హయాంలో లిక్కర్ బాధితులు

లిక్కర్ కేసు పరిణామాల భయంతో గందరగోళానికి గురైన మాజీ ముఖ్యమంత్రి తమ మద్యం విధానంతో ప్రజల ఆరోగ్యం మెరుగైందంటూ వాస్తవ వ్యతిరేక, హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు. స్వంత దోపిడీకోసం నాణ్యతలేని విక్రయం ద్వారా వినియోగదారుల ఆరోగ్యంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దాడి చేశారని మంత్రి ఆరోపించారు. 2018-19లో రాష్ట్రంలో 4,756 లిక్కర్ లివర్ కేసులు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద నమోదు కాగా, అవి 2023-24లో ఆరోగ్యశ్రీ కింద 11,223కు పెరిగాయని మంత్రి వివరించారు. అదేవిధంగా నరాల వ్యాధుల కేసులు 322 నుంచి 7,646కి పెరిగాయని, మద్యపానం కారణంగా కిడ్నీ రోగులు 12,853 నుంచి 23,553కు పెరిగాయని మంత్రి వెల్లడించారు.

వాస్తవాలు ఈ విధంగా ఉంటే తమ ప్రభుత్వ మద్యపాన విధానంతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చానని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిస్సిగ్గుగా చెప్పుకోవడం ఆయనలో నెలకొన్న భయానికి, గందరగోళానికి సాక్షాత్కారమని మంత్రి స్పష్టం చేశారు.

తన అరెస్ట్ అవకాశాలపై ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా...అన్నిటికీ దేవుడే ఉన్నాడు అన్న జగన్‌రెడ్డి జవాబు ఆయనలోని నిర్వేదాన్ని వెల్లడించిందని, ఎంతటి పెద్దవారైనా చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. అధికారంలోనుంచి దిగిపోతూ రూ.2,500 కోట్ల మేరకు నెట్వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలతో పాటు మొత్తం రూ.6,500 కోట్ల చెల్లింపులు బకాయిలు పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ అమలు, ఇతర పథకాలపై కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కులేదని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం తీరుతెన్నులను వివరించడానికి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశానన్న జగన్‌రెడ్డి అందులో సింహభాగాన్ని తాను ఎటువంటి లిక్కర్ స్కామూ చేయలేదని వివరించడానికి చేసిన ప్రయాస చూస్తే ఈ విషయంలో ఆయన గురవుతున్న ఆందోళనను వెల్లడించిందని మంత్రి అన్నారు. విలేకరుల సమావేశంలో...లిక్కర్ స్కాంలో అసలు దొంగ ఎవరు అని జగన్‌ని ప్రశ్నించారని, ఈ ప్రశ్నకు జవాబు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, గురువారంనాటి జగన్ స్పందన తన భుజాలు తడుముకుంటున్నట్లుగా ఉందని మంత్రి అన్నారు.

రాష్ట్ర ఆర్థిక తీరుతెన్నులపై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం 3 శాతం మాత్రమే పెరిగిందంటూ జగన్ చేసిన వ్యాఖ్యకు మంత్రి స్పందించారు. ఒక వేళ ఇదే నిజమైతే...ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిని ఆర్థిక విధ్వంసాన్ని అధిగ మించి కూటమి ప్రభుత్వం అతి తక్కువ సమయం లోనే ప్రగతికి బాటలు వేసిందని దీని ద్వారా స్పష్టమైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనే

# తెలుగు చిన్నారికి ప్రోత్సాహం

### - క్రీడాకారిణికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి రూ.50 వేల ఆర్థిక సాయం



విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన సొంత నిధుల నుండి ఆర్థిక సాయం అందించారు. వీరమాచినేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (వీవీఎస్) విజయవాడలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థిని వి. మౌనిక ఈ ఏడాది మే 29 నుండి జూన్ 1 వరకు దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న 3వ ఆసియన్ ఏరోబిక్స్ అండ్ హిప్‌హాప్ ఛాంపియన్‌షిప్ లో భారతదేశం తరపున పాల్గొనబోతున్నారు.

ఈ అంతర్జాతీయ క్రీడాపోటీ కోసం అవసరమైన మొత్తం వ్యయాన్ని తల్లిదండ్రులు భరించలేని పరిస్థితిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ.. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురావటంతో ఆయన స్పందించారు. తన సొంత నిధుల నుండి రూ.50,000 సాయం చేశారు. మంత్రి చాంబర్లో ఓఎస్డీలు కే విశ్వనాథం, ఏ కోటేశ్వరరావు గురువారం ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా మౌనికకు ఆర్థిక సాయం అందజేశారు. మంత్రి చేసిన ఈ సహాయం పట్ల మౌనిక తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దుబాయ్‌లో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నానని మౌనిక తెలిపారు. ఇందుకు సహకరిస్తున్న సీఎం చంద్రబాబుకి, మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, షిబ్లీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి వారికి న్యాయం చేస్తున్నామన్నారు. ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

చైతన్యరథం

## ఖరీఫ్ మొదలయ్యేలోగా

# ఏలేరు కాలువ గండ్లు పూడ్చాలి

### ధాన్యానికి మద్దతు ధరకు చర్యలు - అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

కాకినాడ (చైతన్యరథం): గత సంవత్సరం వరదల కారణంగా ఏలేరు వ్యవస్థలోని కాల్వలకు పడిన గండ్లు అన్నిటినీ వర్షాకాలం ప్రారంభానికి మందే పూడ్చి ఖరీఫ్ పంటలకు నీటి సరఫరా, ముంపు సమస్యలు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్, పట్టనాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. గురువారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీలతో కలిసి జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించి మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేసారు. గత డీఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. కమిటీ సూచించిన అంశాలలో 75 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా జిల్లాలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి పథకం కింద జిల్లాలో 75 వేల రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా చేపట్టి ఇందులో 52 వేల యూనిట్లను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే కిసాన్ డ్రోన్‌ల వల్ల రైతులకు, డ్రోన్ యజమానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలపై క్షేత్ర పరిశీలన చేసామని, డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు ఖర్చులు, సమయం ఆదా అవుతుండగా, డ్రోన్ నిర్వాహకుడికి ఏడాదికి దాదాపు 6.33 లక్షలు ఆదాయం చేకూరుతోందని అధ్యయనంలో నిర్ధారణ అయిందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలాగే పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, నైపుణ్యాల శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణ ద్వారా జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ ఆవాసాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వివిరించారు.



పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చర్చలో పాల్గొంటూ గతేడాది వరదల వల్ల ఏలేరు వ్యవస్థలో పడిన గండ్లను వెంటనే పూడ్పించాలని, సామర్లకోట బైపాస్ రోడ్డు, ఏడీబీ రోడ్డు విస్తరణ పనులను సత్వరం పూర్తి చేయాలని కోరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ అక్వా చెరువుల వర్థ్యజలాల వల్ల పంట పొలలాకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ మిల్లర్లు కుమ్మక్కై తక్కువ ధర చెల్లిస్తున్నందున నష్టపోతున్న ధాన్యం రైతులను ఆదుకోవాలని కోరారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకునేందుకు మరింత ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శీనివాస్ కోరారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటొన్న హాస్టల్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశీ కోరారు. జయలక్ష్మి మాక్ సొసైటీ, కిర్లంపూడి, ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో జరిగిన అక్రమాలపై సత్వర చర్యలు చేపట్టి నష్టపోయిన ముదుపరులను, రైతులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులందరూ కోరారు.

#### టిడ్కో ఇళ్లపై సోలార్ యూనిట్లు

సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు చర్చించిన అంశాలపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏలేరు సాగునీటి వ్యవస్థలోని కాలువలకు గతేడాది వరదల సమయంలో పడిన గండ్లన్నిటినీ ఖరీఫ్ సాగు మొదలైయ్యేలోపు పూడ్చాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద టిడ్కో గృహాలపైన కూడా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. పటిష్టమైన వేసవి కార్యాచరణతో బోర్ల రిపోర్లు, నీటి రవాణా వంటి చర్యలతో ఏ ఆవాసంలో తాగునీటి ఎద్దడి కలుగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర లభించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, రైతులకు మరిన్ని టార్పాలిన్లు సబ్సిడిపై సరఫరా చేసేలా ప్రభుత్వాన్ని కోరతామన్నారు. గత, పస్తుత డీఆర్‌సీ సమావేశాల్లో చర్చించిన అంశాలన్నిటిపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు.

అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి డీఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలను వారికి వివరించారు. అలాగే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, జూన్ నెలలో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 20 వేలు పెట్టుబడి సహాయం పథకాలను అమలు చేయనుందని తెలియజేశారు. గత ప్రభుత్వం మోపిన లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూనే ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తోందని మంత్రి నారాయణ తెలిపారు.

ఈ సమావేశంలో జాయంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎఫ్ఓ రవీంద్రనాథరెడ్డి, డిఆర్ఓ జె.వెంకట్రావు, పాడా పిడి ఎ.చైత్రవర్షణి, వ్యవసాయ శాఖ జేడి విజయకుమార్, ట్రాన్స్కో ఎస్ఈ ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తండ్రిని హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించారు

**- న్యాయం చేయాలని కుమారుడి వినతి**
**- స్వాతంత్ర్య సమరయోధుడికి కేటాయించిన స్థలం ఆక్రమణపై ఫిర్యాదు**
**- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చిన అర్జీదారులు**
**- వినతులు స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు నేతలు ఎంఏ షరీఫ్, గుమ్మడి గోపాలకృష్ణ, వద్రాణం హరిబాబు**

అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు వాటి పరిష్కారం కోసం గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చారు. అర్జీదారుల నుండి ప్రభుత్వ సలహాదారు ఏఎం షరీఫ్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం హరిబాబు వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తమచ్చుమర్రి గ్రామానికి చెందిన ఎ. శివప్రసాద్ నాయుడు గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. 30.12.2012న నందికొట్కూరులో తన తండ్రిని వైసీపీ నాయకులు హతమార్చి యాక్సిడెంట్ గా చిత్రీకరించారని దీనిపై పూర్తి విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు.

స్వాతంత్ర సమరయోధులైన తమ తండ్రికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైందని.. ఆక్రమణ దారులను తొలగించి తమ తండ్రికి కేటాయించిన భూమిని తమ పేరుతో పట్టా ఇప్పించాలని ఏలూరు జిల్లా భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామానికి చెందిన రామకోటేశ్వరరాజు అభ్యర్థించారు.

తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామానికి చెందిన సూర్యచంద్రరావు విజ్ఞప్తి చేస్తూ.. తాను శ్రీ వనువులమ్మ దేవాలయానికి సంబంధించిన పొలాన్ని కౌలుకు తీసుకొని.. సాగు చేసుకుంటున్నానని.. గత సంవత్సరం తనకు పంటలు పండక నష్టపోయానని.. దయ చేసి కౌలు తగ్గించుకొని తనకు గుత్తకు పొలం ఇప్పించాలని అభ్యర్థించారు.


నంద్యాల జిల్లా బేతంచర్లకు చెందిన సయ్యద్ ఇద్రుస్ బాషా విజ్ఞప్తి చేస్తూ.. ఒక వ్యక్తి తమపై దౌర్జన్యం చేయడమే కాక.. తిరిగి తమపైనే తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నాడని అతనిపై పోలీసులు చర్యలు తీసుకునేలా చూడాలని అభ్యర్థించారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన ఓ వివాహిత గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త అనుమానం పెంచుకొని తనను, తన ముగ్గురు పిల్లలను వదిలేశాడని... పొదిలిలో ఉంటున్న తన అత్తమామలు, తన భర్తను పిలిపించి పోలీసులు తనకు న్యాయం చేసేలా చూడాలని అభ్యర్థించారు.

అన్నమయ్య జిల్లా కలగడ మండలం కత్తివారిపల్లికి చెందిన డి. మల్లికాంతం విజ్ఞప్తి చేస్తూ.. తలపల మాధవ అనే వ్యక్తి దగ్గర తాము రూ.12 లక్షలు చెల్లించి ఎకరం పొలాన్ని కొనుగోలు చేశామని.. అందు లో బోరు కూడా వేయించామని.. అయితే డబ్బులు తీసుకున్న వ్యక్తి మరణించాక వారి కుటుంబ సభ్యులు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని.. అంతే కాకుండా తమకు రాసిఇచ్చిన భూమిని కూడా మరోకరికి తాకట్టు పెట్టారని.. దీనిపై తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.







# ‘మన ఊరి కోసం మాటామంతీ’ లక్ష్యం గ్రామ సౌభాగ్యమే

- ప్రభుత్వ నిధులే కాదు.. ప్రజల ఐక్యతతోనే గ్రామాలకు జీవం
- మాట్లాడుకుందాం.. చర్చిద్దాం... సమస్యలు పరిష్కరించుకుందాం
- వినోదాన్ని పంచే వెండి తెర... సమస్యలను తీర్చే వేదిక కావడం గొప్ప అనుభూతి
- రావివలస గ్రామస్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): గ్రామాలను పట్టించు కోరు... అక్కడి మౌలిక సమస్యలు తీర్చరనే మాట ఇక వినపడకూడదనే ఆశయంతోనే ‘మన ఊరి కోసం మాటామంతీ’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కేవలం సమస్యల గురించి మాట్లాడుకోవడమే కాదు... గ్రామాల్లో ఉండే అన్ని విషయాలను అందరూ కూర్చొని మాట్లాడుకుంటూ గ్రామస్తులలో ఐక్యత తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమ’ని తెలిపారు. రెండు గంటలపాటు సమస్యలు, గ్రామాభివృద్ధి, ఇతర ముఖ్య విషయాల గురించి చర్చిస్తే దాదాపు రూ.15 కోట్ల విలువైన పనులు ఓ గ్రామానికి మంజూరు కావడం చిన్న విషయం కాదన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులతోపాటు ప్రజా చైతన్యం వెల్లివిరిస్తేనే గ్రామాలు కళకళలాడుతాయని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్వహించిన ‘మన ఊరి కోసం మాటామంతీ’ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ గురువారం ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం, రావివలస గ్రామపంచాయతీలోని గ్రామస్తులను టెక్కలిలోని సినిమా థియేటర్‌కు తీసుకువెళ్లారు. మంగళగిరిలోని తన కార్యాలయం నుంచి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని వెండి తెర ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో ఆ ఊరి ప్రజలతో అనుసంధానం అయ్యారు. వారితో నేరుగా మాట్లాడుతూ గ్రామ సమస్యలను, అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

రావివలస పంచాయతీకి రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేశారు. 14 సీసీ రోడ్లు, 4 డ్రైనేజీలు, ఒక దోభీ ఘాట్, ఒక బస్ షెల్టర్, స్కూల్ ప్రహరీ గోడ, ట్యాంక్ పునరుద్ధరణ, నీటి కాలువల పునరుద్ధరణ, శ్మశాన వాటికలలో సదుపాయాలు తదితర పనులకు నిధులు మంజూరు చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... “గ్రామాలకు నిధులు ఇస్తేనే అభివృద్ధి జరుగుతుందనే వాస్తవం కాదు. గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ముందుకు కదలితేనే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుంది. గ్రామాల్లో పుట్టి పెరిగి, తరవాత ఉన్నత దశకు వెళ్లిన వారు కచ్చితంగా తమ సొంత గ్రామాన్ని మరవకూడదు. గ్రామాభివృద్ధిలో తగిన తోడ్పాటునందించాలి. గతంలో వినోదం కోసం మాత్రమే సినిమా థియేటర్లు ఉండేవి. ఇప్పుడు ఊరి సమస్యలను పరిష్కరించుకునే సామాజిక బాధ్యతకి వేదికలుగా నిలబడటం సంతోషకరం. వెండి తెర వేదికగా ప్రజలతో మాట్లాడటం గొప్ప అనుభూతి కలిగించిందని పవన్ అన్నారు.

**వెంటనే పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం**

మన ఊరు – మాటమంతీ కార్యక్రమం ద్వారా ప్రజలు చెప్పే సమస్యలు వెంటనే పరిష్కరించేవి ఉంటే పరిష్కరిస్తాం. సమయం తీసుకునేవి ఉంటే వాటిని పరిష్కరించే సమయం గ్రామస్తులకు తెలియపర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. రావివలస గ్రామంలో స్వయంభువుగా నిలిచిన అతి పెద్ద లింగాకారం ఉంది. శ్రీఎండల మల్లికార్జున స్వామి లింగాకార రూపం అతి విశిష్టమైనది. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దడంపై అధికారులతో మాట్లాడి తగు ప్రణాళిక రూపొందిస్తాం. అలాగే రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వాటి విశిష్టతలు, గొప్పదనాలు ఉన్నాయి. వాటిని గుర్తించి తగు విధంగా వాటికి బ్రాండ్ తీసుకురాగలిగితే గ్రామాల రూపురేఖలు మారుతాయని పవన్ చెప్పారు.

**గ్రామ ఐక్యతే బలం**

గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలను తీర్చుకోవడానికి ఆ ఊరి ప్రజలు ఏకమైతే చేసుకునేవి కొన్ని ఉంటాయి. వాటిని గుర్తించి పరిష్కరించుకోవాలి. అలాగే గ్రామాల్లో పాఠశాలలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పాఠశాలలకు కేవలం బోధనకు మాత్రమే పరిమితం కావాలి. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు, రాజకీయ, మతపరమైన సభలు జరపడానికి వీల్లేదు. అలాగే స్కూలు పిల్లలకు శారీరక దృఢత్వం అవసరం. పాఠశాలలకు కచ్చితంగా క్రీడా మైదానం ఉండాలి. దానికి ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలి. నేను గతంలో మైసూరవారిపల్లెకు వెళ్లినపుడు ఆ ఊరి ప్రజలు ఆటస్థలం కావాలని కోరారు. పంచాయతీ రికార్డుల్లో చూస్తే కనీసం ఆటస్థలానికి సెంటు భూమి లేదు. నా సొంత డబ్బుతోనే ఆటస్థలానికి కావల్సిన భూమి కొనుగోలు చేసి ఇచ్చాను. ప్రతిచోటా ఇలా నా సొంత డబ్బులను వెచ్చించాలంటే కష్టతరం అవుతుంది. కాబట్టి పంచాయతీలోని స్థలాలను పిల్లల ఆట స్థలాలుగా మార్చే ప్రక్రియ జరగాలని పవన్ అన్నారు.

**డ్రైనేజీ ప్లాను లేకుండా లే అవుట్లను అనుమతించొద్దు**

గ్రామాల్లో లేదా కొత్తగా నిర్మితం అవుతున్న కాలనీల్లో కచ్చితమైన డ్రైనేజీ ప్లాను లేకుండా వాటిని అనుమతించకూడదు. దీనిపై నేను ముఖ్యమంత్రితో, మంత్రివర్గ సహచరులతో మాట్లాడి దీనిపై ప్రత్యేక గైడ్ లైన్స్ తెచ్చేలా చూస్తాను. ముందుగా ప్లాన్ అప్రూవ్ అయిన తర్వాత డ్రైనేజీ ప్రణాళిక వేసే పద్ధతి కాకుండా, ముందుగా డ్రైనేజీపై స్పష్టత వచ్చిన తర్వాత లేఅవుట్లకు అనుమతించే పద్ధతి రావాలి. దీనిపై టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖ అధికారులతో చర్చిస్తాను. బెంగళూరు పరిస్థితి ఎలా ఉందో చూస్తున్నాం. సరైన డ్రైనేజీ అనుమతులు లేకుండా లే అవుట్లకు అనుమతి ఇస్తే భవిష్యత్తులో వాటి పరిస్థితి అగమ్యగోచరం అవుతుందని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు.

**ఉద్దానం పరిస్థితులు అన్ని చోట్లా వస్తున్నాయి**

భూగర్భ జలాల రక్షణ విషయంలో అందరికీ తగిన చైతన్యం రావాలి. ఉద్దానం కిడ్నీ సమస్యలు వంటివి రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో రావడం వెనుక భూగర్భ జలాలు అడుగంటిపోవడం కూడా ప్రధాన కారణం. 1000 మీటర్లు దాటి బోర్లు వేస్తే ఆ నీరు తాగడానికి పనికిరాకుండా పోతోంది. భూగర్భజలాలు దారుణంగా పడిపోతున్నాయి. వర్షపు నీటిని భూగర్భంలోకి పంపే చైతన్యం అందరిలో రావాలి. దీంతోపాటు డ్రైనేజీల్లో రక్షిత మంచి నీటి పైపులు చాలా చోట్ల కనిపిస్తున్నాయి. ఈ సమస్యపై ఎప్పటికప్పుడు స్థానిక అధికారులు దృష్టి సారించాలి. ఇటీవల గుర్లలో జరిగిన అతిసార ఘటనకు కూడా ఇలాంటి పరిస్థితే కారణం. తాగునీరు గ్రామీణ ప్రజలకు సమృద్ధిగా అందాలని పవన్ చెప్పారు.

**ఆడబిడ్డకు అన్యాయం జరిగితే యువత స్పందించాలి**

ఆడపిల్లలు, మహిళలపై ఎలాంటి నేరాలు జరగకుండా యువత బాధ్యత తీసుకోవాలి. ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగినా మన ఇంట్లోని పిల్లగా భావించాలి. మన ఊరు – మాటామంతీ కార్యక్రమం కేవలం సమస్యలను చెప్పుకోవడానికి మాత్రమే కాదు... ప్రభుత్వం మీ పల్లెగొంతు వినడానికి ఓ వారధిగా ఉపయోగించుకోండి. ఈ కార్యక్రమాన్ని మినీ గ్రామసభ అనుకోండి. ఇక్కడ గ్రామంలోని సమస్యలపై తీర్మానాలనే చేసుకునే గొప్ప కార్యక్రమంగా తీసుకోండి. వెనువెంటనే మీ తీర్మానాలు అందుకొని, వాటిని పరిష్కరించే గొప్ప కార్యక్రమంగా ఇది నిలిచిపోతుంది.

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ దానిలో పాల్గొనాలి. యోగాను మన జీవిన విధానంలో భాగం చేసుకోవాలి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగా డే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం వస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులతో చర్చించారు. యోగా సంబంధిత కార్యక్రమాలు చేపడుతున్నామన్నామని పవన్ తెలిపారు.

**పవన్ కళ్యాణ్ చొరవ అభినందనీయం: మంత్రి అచ్చెన్నాయుడు**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ... “గ్రామీణ ప్రజానీకంతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలనే గొప్ప ఆలోచనతో పవన్ కళ్యాణ్ ‘మన ఊరి కోసం మాటామంతీ’ కార్యక్రమాన్ని నా నియోజకవర్గంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో పూర్తిగా గ్రామీణ వ్యవస్థ నీరుగారిపోయింది. అభివృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ పల్లెలు కళకళలాడుతున్నాయి. సీసీరోడ్లు, డ్రైన్లు, గోకులాలు, ఉపాధి పనులు, మూగ జీవాలకు నీటి వసతి ట్యాంకులు ఇతర ఎన్నో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. వీటి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఉప ముఖ్యమంౖ పవన్ కళ్యాణ్ కృషి అద్భుతం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చొరవతో, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో మళ్లీ రాష్ట్రం అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఎ.పి.ఎస్.ఐ.ఆర్.డి. కమిషనర్ ఆర్.ముత్యాలరాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలోని జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్వపిల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతం

**- ఫాక్స్‌కాన్‌కు ఏపీ ప్రతినిధి బృందం వినతి**




తైపీ (తైవాన్): ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం తైవాన్ రాజధాని తైపీలోని ఫాక్స్‌కాన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే విషయమై కంపెనీ సీనియర్ నాయకత్వ బృందంతో చర్చించింది.

హై–టెక్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల ఆధారిత పారిశ్రామిక వృద్ధిలో పరస్పర సహకారం, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించుకునేందుకు ఉన్న అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా మారాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయాన్ని ఫాక్స్‌కాన్ ప్రతినిధులకు రాష్ట్ర బృందం వివరించింది.

రాష్ట్రంలోని అద్భుతమైన మౌలిక సదుపాయాల గురించి, ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల గురించి సవివరంగా తెలియజేశారు. గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదిగేందుకు అవసరమైన సాంకేతిక పురోగతిలో భారత్‌కు సహకరిస్తున్న ఫాక్స్‌కాన్ సంస్థతో సంబంధాలను మరింత బలోపేతం చేసేలా ఈ సమావేశం జరిగింది.

## ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ తయారీ రంగాల్లో కలిసి పనిచేద్దాం

- తైవాన్ కంపెనీలకు ఏపీ ఆహ్వానం
- ప్రఖ్యాత హింషు సైన్స్ పార్క్‌లో ఏఎస్ఐపీతో రాష్ట్ర బృందం భేటీ



హింషు (తైవాన్): ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ తయారీ రంగాల హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని, అందుకు సహకరించాలని తైవాన్‌కు చెందిన ప్రఖ్యాత ఏఎస్ఐపీ (అలైడ్ అసోసియేషన్ ఫర్ సైన్స్ పార్క్ ఇండస్ట్రీస్) సంస్థను ఏపీ అధికారుల బృందం కోరింది. అంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కార్యదర్శి కాటంనేని భాస్కర్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం..అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, సెమీకండక్టర్ల తయారీలో ప్రపంచంలోని మేటి సంస్థల్లో ఒకటైన తైవాన్‌లోని హింషు సైన్స్ పార్క్‌లో ఏఎస్ఐపీ సెక్రటరీ జనరల్ వేన్ వాంగ్‌తో సమావేశమయింది. ఈ సందర్భంగా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పెట్టుబడిదారులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీలో ప్రపంచ గమ్యస్థానంగా ఎదగాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజన్ గురించి కూలంకషంగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని తైవాన్‌కు చెందిన పారిశ్రామిక పార్కులు, కంపెనీలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా హింషు సైన్స్ పార్క్ సాధించిన అద్భుత విజయాల గురించి ఏపీ ప్రతినిధి బృందం తెలుసుకుంది. ఏఎస్ఐపీ సభ్య కంపెనీలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా.. అధునాతన ఎలక్ట్రానిక్స్ తయారీ, ఆవిష్కరణల ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఉన్న అవకాశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**వెయ్యి పింఛను పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టింది - పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటోలు వేసి భూములు కొట్టేసే కుట్ర**

**కూటమి ప్రభుత్వంలో పింఛన్ల కోసమే రూ.33 వేల కోట్లు - అత్యధిక డీఎస్సీలు నిర్వహించిన ఘనత టీడీపీదే**

**- అద్దంకి మినీ మహానాడులో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండూ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకిలో గురువారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి భావోద్వేగంగా ప్రసంగించిన ఆయన.. టీడీపీ వచ్చిన తరువాతే ప్రపంచవ్యాప్తంగా తెలుగోడి గొప్పతనం తెలిసిందన్నారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రం నష్టపోయిన తీరును మంత్రి వివరించారు. వెయ్యి రూపాయిల పింఛను పెంచడానికి ఐదేళ్లు తీసుకున్న జగన్ మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తాతలు, తండ్రులు ఇచ్చిన భూమి పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్రను తీసేసి తన ఫొటో వేయించుకుని భూములు కొట్టేసే కుట్ర జగన్ రెడ్డి చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ భూమి కనబడితే వదలని వైసీపీ నేత.. కేవలం ఒక్క విశాఖ పరిధిలోనే 12,000 ఎకరాలను తన అనుయాయుల పేరు మీద బదలాయించాడని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఉన్నా... పేదలకు సహాయం చేయడానికి కూడా మనస్కరించని వ్యక్తి.. గత సీఎం అని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ పాలనతో.., రాష్ట్రం 20 ఏళు వెనక్కి వెళ్లిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

**అత్యధిక సార్లు డీఎస్సీ నిర్వహించింది టీడీపీనే...**

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేని వైసీపీ నేతలు... సోషల్ మీడియాతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి మండిపడ్డారు. ఒక్క సంతకంతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల రూ.3 వేల పింఛన్ ను రూ.4 వేలకు ఒకేసారి పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.., దివ్యాంగుల మూడు వేల పింఛన్లను కూడా రూ.6 వేలకి పెంచారని గుర్తు చేశారు. అదే విధంగా గుండె మార్పిడి చికిత్సతో పాటు లివర్, కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటూ... తీవ్ర అనారోగ్యంతో బాధ పడే వారికి ఒకేసారి రూ.5 వేల నుంచి... రూ.10 వేలు., పూర్తి అంగవైకల్యం, శాశ్వతంగా మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేల నుంచి ఒకేసారి... నెలకు రూ.15 వేలకు పెంచి, పింఛన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మూడు ఉచిత సిలెండర్ల డబ్బును లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ చేయాలని తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారని స్పష్టం చేశారు. అదే విధంగా అత్యధికంగా 8 సార్లు డీఎస్సీ నిర్వహించి వేలాది టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత కూడా తెలుగుదేశం సొంతమని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. సంక్షేమ పెన్షన్ల కోసమే ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని ఆయన తెలిపారు. ఎప్పుడు అధికారం వచ్చినా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచించేది నారా చంద్రబాబు నాయుడు అయితే... అధికారం ఎప్పుడు వచ్చినా... రాష్ట్ర సంపదను దోచుకునేది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. 16,500 టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, రైతులకు సహాయాన్ని కూడా అతి త్వరలోనే అందిస్తామని మంత్రి ప్రకటించారు. అదే విధంగా ప్రతి ఏడాదీ ఎన్టీఆర్ జయంతి రోజు మహానాడు జరుపుకోవడం ఆనవాయితీ అని చెప్పిన మంత్రి గొట్టిపాటి.., కార్యకర్త చంద్రయ్యను పార్టీ మారనందుకు అతి దారుణంగా హత్య చేశారని చెప్పారు. కూటమి అధికారం చేపట్టగానే చంద్రయ్య కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ తన నిబద్ధతను, కార్యకర్తలపై తన ప్రేమను మరోసారి అందరికీ గుర్తు చేసిందన్నారు.



**తెలుగోడి ఆత్మగౌరవం నుంచి పుట్టి...**

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీ... 40 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా మారిందని మంత్రి గొట్టిపాటి రవి గుర్తు చేశారు. పేదలు జొన్న అన్నం తినే సమయంలో తెలుగు ప్రజలందరూ వరి అన్నం తినాలన్న ఆశయంతో రూ.2 కిలో బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశ పెట్టారని తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన... మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పక్క గృహ నిర్మాణ పథకం, సంక్షేమ వసతి గృహాల ఏర్పాటు, బాలికల కోసం ప్రత్యేక విద్యాలయాల ఏర్పాటు వంటి ఆదర్శ పథకాలు దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని మంత్రి చెప్పారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు., ప్రజలందరినీ ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సాఫ్ట్ వేర్ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు అందించడం, నాగార్జున సాగర్ జలాలను ప్రకాశం, రాయలసీమకు తేవడం వంటి వాటి ద్వారా నదుల అనుసంధానం చేసిన మొదటి ముఖ్యమంత్రి దేశంలో చంద్రబాబు ఒక్కరే అన్నారు. త్వరలో రూ.80 వేల కోట్లతో ఏర్పాటు చేయబోయే బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సస్యశ్యామలం అవుతాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు బాకీ ఉన్న రూ.2 వేల కోట్ల ధాన్యం బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

**బాధ్యత తెలిసిన కూటమి ప్రభుత్వం..**

వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో గతుకులు, శిథిలమైన రోడ్లతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అద్దంకి నియోజక వర్గ పరిధిలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో... సుమారు రూ.40 కోట్ల నిధులతో... కొత్త రోడ్ల నిర్మాణంతో పాటు శిథిలమైన రోడ్లకు మరమతులు కూడా ప్రారంభించామని తెలిపారు. అదే విధంగా సీఎంఆర్ఎఫ్ పథకంతో అద్దంకి నియోజకవర్గంలోనే గడిచిన 11 నెలల కాలంలో రూ.8 కోట్లను లబ్ధిదారులకు అందజేశామని ఆయన ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఇదే విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనమే కూటమి పాలన అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటికి పైగా సభ్యత్వం ఉన్న తెలుగుదేశం... కార్యకర్తల కోసం బీమా సౌకర్యం కల్పించిందన్నారు. ప్రమాద బాధితులకు రూ.5 లక్షలు అందించడంతో పాటు., ప్రమాదవశాత్తు మరణించిన నేతలు, కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను తెలుగుదేశం పార్టీ ఉచితంగానే అందిస్తుందని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్‌తో పాటు పార్టీ నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ విధానంలో స్త్రీ నిధి రుణాల చెల్లింపు

**- 'స్త్రీ నిధి' యాప్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి (చైతన్యరథం): పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్త్రీనిధి సంస్థ డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో సహకారంతో పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ, బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48 గంటలలోపు అందించేందుకు స్త్రీ నిధి చర్యలు చేపట్టింది. అదే విధంగా రుణాల చెల్లింపై ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కోసం, చెల్లింపుల భద్రతా కోణంలో స్త్రీనిధి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్త్రీ నిధి పేరుతో ఒక డిజిటల్ యాప్‌ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతుల్లో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృథా అవడంతో పాటు, ఆర్థిక లావాదేవీలపై అవగాహనా లోపం, తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించాము వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురయ్యే అవకాశాలున్నాయన్నారు. తద్వారా వారిపై మరింత ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతిని మరింత వేగవంతం చేయడం కోసం, వారిని మైక్రో ఫైనాన్స్ బారిన పడకుండా కాపాడటం కోసం స్త్రీనిధి సంస్థ ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేయడం హర్షణీయంఅన్నారు. డిజిటల్ విధానం లో స్త్రీ నిధి యాప్ ద్వారా చెల్లింపుల సౌకర్యాన్ని కల్పించడం ద్వారా లబ్ధిదారులకు మేలు చేకూరుతుందన్నారు. అంతేకాకుండా ఎస్‌హెజీ సభ్యులు నేరుగా ఈ యాప్ ను వాడేందుకు పూర్తి అవగాహన కల్పించే దిశగా స్త్రీనిధి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా యాప్ ను అమలులోకి తీసుకురావడానికి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా సహకరంచిన బ్యాంకింగ్ భాగస్వాములను అభినందించారు. లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఎలాంటి పొరపొచ్చాలు జరగకుండా బ్యాంకు అధికారుల జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం సెర్ప్, బ్యాంకు అధికారులు, ఎస్‌హెజీ సభ్యుల సమక్షంలో స్త్రీ నిధి యాప్ ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. భవిష్యత్తులో ఈ స్త్రీనిది యాప్ ను విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవీ చేసి చూపించారు. డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు.




కార్యక్రమం లో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్‌లో యూనియన్ బ్యాంకును భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. సెర్ప్, స్త్రీనిధి సంస్థల్లో చోటుచేసుకుంటున్న విప్లవాత్మకమైన సాంకేతిక మార్పుతో గ్రామీణ మహిళలకు జరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టవచ్చు అని తెలిపారు.

అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ మాట్లాడుతూ స్త్రీనిధి.. సెర్ప్ సంస్థలో అంతర్భాగమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోపి ఉన్న పేద మహిళల ఆర్థిక అభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి, సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారంతో ముఖాముఖి

• వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్



టెక్కలి: ప్రజా సమస్యల పరిష్కారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వెండితెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామస్థులతో మాట్లాడారు. 'మన ఊరు-మాటా మంతి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని టెక్కలిలోని భవానీ థియేటర్లో నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనులపైనా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధికి, పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రహదారులు.. కాలువల వ్యవస్థ.. పెద్ద చెరువు అభివృద్ధికి, ధోబీ ఘాట్, ఇతర నిర్మాణాలకు రూ. 15 కోట్లు మంజూరు చేస్తూ పవన్ నిర్ణయం తీసుకున్నారు. గ్రామానికి వచ్చి మల్లికార్జునస్వామి క్షేత్రాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఈ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో వేర్వేరు ప్రాంతాల నుంచి మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## ఘనంగా అరకు పార్లమెంటరీ మహానాడు

•ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో అరకు పార్లమెంటరీ మహానాడు సౌందర్య హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్ కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, రాష్ట్ర జీసీసీ చైర్మన్, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కడపలో జరగబోయే మహానాడుకి అందరూ తప్పకుండా హాజరవ్వాల్సిందిగా కోరారు. ఈ మహానాడు కార్యక్రమానికి 7 నియోజకవర్గాలు పరిధిలోని నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అరకు పార్లమెంట్ పరిశీలకులు హర్షవర్ధన్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.పి.భంజ్ దేవ్, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పార్టీలో సముచితస్థానం

• ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాలేపాటి

• ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్న



విజయవాడ (చైతన్యరథం): కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పార్టీ కోసం నిబద్ధత అంకితభావంతో కష్టపడే నాయకులు, కార్యకర్తలకే నిజమైన గుర్తింపు గౌరవం లభిస్తాయన్నారు. గురువారం విజయవాడలో ఆగ్రోస్ ఛైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆగ్రోస్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మాలేపాటి సుబ్బానాయుడును మంత్రి అచ్చెన్నాయుడు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పడుతున్న తపన చూసి ప్రతి నాయకుడు, కార్యకర్త గర్వపడాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా మినీ మహానాడు కార్యక్రమాలు

• ఏడాది ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక ప్రసంగాలు

• భవిష్యత్తులో ప్రభుత్వం చేపబట్టబోయే కార్యక్రమాలపై కార్యకర్తలకు అవగాహన



అమరావతి (చైతన్యరథం): మహానాడుకు సన్నద్ధంగా రాష్ట్ర వ్యాప్తంగా మినీ మహానాడు కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొని మహానాడు విజయవంతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతపురంలో పార్లమెంటు నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రప్రజలు, కార్యకర్తల నమ్మకానికి అనుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కేశవ్ అన్నారు. నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన మినీ మహానాడులో మంత్రులు ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కడపలో జరిగే మహానాడులో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో నిర్వహించిన మినీ మహానాడులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునిత పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తమ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందని సునిత అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన కుటుంబం ఏదైనా ఉందంటే అది పరిటాల కుటుంబమేనన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో మినీ మహానాడును ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం కార్యాలయం నుంచి సభా ప్రాంగణానికి నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ శ్రేణులు ఇందులో పాల్గొన్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడు జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్త కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. తర్వాత నియోజకవర్గంలోని పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. బాపట్లజిల్లా అద్దంకిలో నిర్వహించిన మినీ మహానాడులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో చిరువ్యాపారులకు తోపుడుబండ్లు పంపిణీ చేశారు. లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. కార్యకర్తలు టీడీపీకి వెన్నెముక లాంటి వారని మంత్రి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురంలో నిర్వహించి అరకు పార్లమెంటు స్థాయి మహానాడులో ఆమె పాల్గొన్నారు. అక్కడ చేసిన తీర్మానాలను మహానాడులో చర్చిస్తామన్నారు.

## విజయనగరం పేలుళ్ల కుట్ర కేసులో నిందితులకు 7 రోజుల కస్టడీ

విజయనగరం (చైతన్యరథం): పేలుళ్ల కుట్ర కేసులో ప్రధాన నిందితులు సిరాజ్, సమీర్‌లను న్యాయస్థానం ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది. విశాఖ జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న సిరాజ్, సమీర్‌లను మరింత లోతుగా విచారించేందుకు విజయనగరం రెండో పట్టణ పోలీసులు కస్టడీ కోరుతూ జిల్లా కోర్టును ఆశ్రయించారు. అయితే కొన్ని న్యాయపరమైన చిక్కులతో సోమవారం కోర్టు పరిశీలనకు రాకపోగా, మంగళవారం వాదనలు విన్న జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పుని రిజర్వు చేశారు. బుధవారం కూడా తీర్పు వెలువరించకపోవటంతో పోలీసులు నిరాశతో వెనుదిరిగారు. ఎట్టకేలకు గురువారం సిరాజ్, సమీర్‌లను విచారణ నిమిత్తం 7 రోజుల కస్టడీకి ఇస్తూ విజయనగరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పోలీసులకు అనుమతిచ్చారు.

**పక్క సమాచారం సేకరించిన ఎన్ఐఏ :** దీంతో విజయనగరంలోనే తిష్ట వేసిన ఎన్ఐఏ అధికారులు విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్, సికింద్రాబాద్ బోయనగూడకు చెందిన సయ్యద్ సమీర్ కార్యకలాపాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయనున్నారు. ఇప్పటికే విజయనగరం రెండో పట్టణ పోలీసుల సహకారంతో ఈ కేసుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించిన ఎన్ఐఏ అధికారులు సిరాజ్ సమీప బంధువులు, కుటుంబ సభ్యులు, బ్యాంకు ఖాతాల లావాదేవీలతో పాటు, సిరాజ్ వినియోగించిన చరవాణీ ఆధారంగా వినియోగించిన నంబర్లు, ఎవరెవరితో మాట్లాడారాన్న విషయాలపైనా పక్క సమాచారాన్ని సేకరించారు. సిరాజ్ కుటుంబం నివాసం ఉండే అబాద్ వీధి, సిరాజ్ ప్రత్యేకంగా ఉన్న బాబామెట్టా డబుల్ కాలనీలోని ఇంటినీ మరోసారి పరిశీలించారు. అదేవిధంగా ఆర్థిక మూలాలనూ శోధించారు. విజయనగరంలోని డీసీసీబీ బ్యాంకులో సిరాజ్ పేరిట పొదుపు, డిపాజిట్ ఖాతాల్లో రూ.52 లక్షలు ఉన్నట్లు గుర్తించిన నిఘా వర్గాలు ఖాతాల్లో జమ తప్ప, విత్ డ్రాలు లేకపోవటంపై అనుమానాలు వ్యక్తం చేశారు. అదికూడా విడతల వారీగా రూ.70, 80వేలు చొప్పున పలుమార్లు జమైనట్లు పసిగట్టారు. ఈ మొత్తాలను కుటుంబ సభ్యులే జమ చేశారా? ఇతరులెవరైనా వేశారా? అనే కోణంలోనూ ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేయనున్నారు.

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే చర్యలు తప్పవు : కిడారి శ్రావణ్ కుమార్



పార్వతీపురం (చైతన్యరథం): ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే చర్యలు తప్పవని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మన్యం జిల్లాలోని జీసీసీ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి ఎవ్వరూ చెడ్డపేరు తెచ్చే విధంగా పనిచేయవద్దని, ఒకవేళ ఎవరైనా చెడ్డపేరు తెస్తే కచ్చితంగా చర్యలు తప్పవన్నారు. ప్రతి హాబిటేషన్లో రైతులకు ప్రజలకు జీసీసీ ద్వారా నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ అవకతవకలు జరిగిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా జీసీసీ ఉద్యోగస్తులు తీరు ఉండాలని ప్రజలతో మమేకమవుతూ జీసీసీ నుండి అందిస్తున్న సరుకులు నేరుగా ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. ఎన్నడూ లేని విధంగా జీసీసీ ఉద్యోగస్తులను అనేకమందికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని, ఒకటో తారీకు నుండి అన్ని ఆర్టీడిపోల్లో జీసీసీ ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామన్నారు. ప్రతిఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. ఇప్పటికే అరకు కాఫీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చారని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు.

# వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు

**●రూ.64 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులకు సంబంధించి రూపాయి పని కూడా చేయలేని వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో రూ.9.99 లక్షలతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతంలో ఓల్డ్ నెం.3 ఛానెల్ త్రవ్వకం, లక్షలు నాలుగు లక్షలతో నాగరాజుపేట పూలపల్లి ఛానెల్ త్రవ్వు, రూ.16 లక్షలతో తిల్లపూడి రాపాక ఛానెల్ గ్రావెల్ రోడ్డు నిర్మాణం, రూ.38 లక్షలతో తిల్లపూడి రాపాక ఛానెల్ సి.సి.వాల్ నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్లలో పాలకొల్లు నియోజకవర్గంలో మొద్దు నిద్రపోయిన వైసీపీ నాయకులు నేడు తెల్లచొక్కాలు వేసుకొని మైకులు ముందు మాట్లాడుతున్నారని.... అభివృద్ధి ప్రజల గురించి పట్టించుకోలేని వీరికి మాట్లాడే అర్హత ఉందా అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇరిగేషన్ శాఖ సంబంధించి రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు సరవేగంగా జరుగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు అవసరమైన ఏ ఒక్క పని నోచుకోలేదన్నారు. ప్రధానంగా గత టీడీపీ ప్రభుత్వంలో 15 శాతం పనులు జరిగిన దమ్మిపర్తి డ్రైన్ పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని నేడు మళ్ళీ రూ.14 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలువల వెంబడి పెద్దఎత్తున గ్రావెల్ రహదారులు, కాలవ త్రవ్వకం పనులు, కాలవ గట్ల వెంబడి కాంక్రీట్ గోడ నిర్మాణాలు, లాకులు షట్టర్స్ మరమ్మతులు వంటివి చేస్తున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు రైతులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, దిండు లక్ష్మణ్, అంబటి శేషగిరి, ముద్దాడ ఆంజనేయులు, కామి శెట్టి అయ్యప్ప నాయుడు, నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, నడపన జగపతిరావు బొబ్బనపల్లి రంగారావు, జేవీస్పీ ఎంపీటీసీ దిడ్ల రామాంజనేయులు, అంగర చిన్న, పాములు రజని కుమార్, అందుకోటి వీరభద్రం, వద్దేగని, కోటిపల్లి చిన్నబాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థులకు కూటమి సర్కార్ శుభవార్త




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. తల్లికి వందనం పథకం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి సర్కార్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడా ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం కింద డబ్బు జమ చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దీనిపై తాజాగా ప్రభుత్వం నుంచి కీలక అప్డేట్ వచ్చింది. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15 వేలు జమ చేయనున్నట్లు కూటమి సర్కార్ తెలిపింది. సంక్షేమ పథకాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అందులో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15 వేలు జమ చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకే విడతలో ఈ నిధులు జమ చేస్తామని తెలిపారు. కాగా తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారి కార్యక్రమాల్లో ఒకటి. ఇది సూపర్ సిక్స్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం తల్లుల్ని ఆర్థికంగా ప్రోత్సహించి, వారి పిల్లలకు విద్యను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాహనదారులకు ఊరట కలిగించేలా మరో ప్రకటన చేసింది. గత ప్రభుత్వం విధించిన గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గిస్తున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో సరకు రవాణా చేసే వాహనదారులకు ఆర్థికంగా భారం భారీగా తగ్గనుంది.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

ఏలూరు (చైతన్యరథం): యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, ఇది వారి మెరుగైన జీవనానికి దోహదం చేస్తుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. వట్లూరులోని టెక్నికల్ ట్రైనింగ్ అభివృద్ధి సంస్థ (టీటీడీసీ)లో జిల్లాస్థాయి యోగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు నెలరోజుల పాటు యోగా మాసంగా పాటించి, జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా మంచి సాధనమన్నారు. జేసీ ధాత్రిరెడ్డి మాట్లా డుతూ యోగా ప్రాముఖ్యతను విస్తృతం చేసేందుకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్రపై రూపొందించిన యాప్‌ను ఆవిష్కరించి, వేముల ధర్మారావు ఆధ్వర్యంలో యోగా శిక్షణ నిర్వహిం చారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, ఆయుష్ ఆర్జేడీ లక్ష్మి సుభద్ర, డీఆర్డీఏ పీడీ



విజయరాజు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుబ్రహ్మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహిస్తున్నందున యోగాంధ్ర-2025పై జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. యోగాంధ్రపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి హాజరయ్యారు.

# నాగార్జున సాగర్ కుడి కాలువ నీరు విడుదల : మంత్రి నిమ్మల

అమరావతి (చైతన్యరథం): వేసవి కాలం దృష్ట్యా చెరువులను నింపుకోవడానికి కేఆర్ఎంబీ ద్వారా నీటిని విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ క్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి గురువారం మధ్యాహ్నం నుంచి నీరు విడుదల చేయించాం అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సాగర్ కుడి కాలువ కింద ఉన్న పల్నాడు, గుంటూరు, బాపట్ల, మరియు ప్రకాశం జిల్లాల్లోని 447 మంచి నీటి చెరువులను ఈ నీటితో నింపనున్నామని పేర్కొన్నారు. కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించుకునేలా ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# పేదల కడుపు కొట్టిన పార్టీ వైసీపీ

- అన్న క్యాంటీన్లు మూసేసి నోటికాడ కూడు లాగేసిన మూర్ఖుడు జగన్
- అమలాపురంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కింజరాజు అచ్చెన్నాయుడు



అమలాపురం (చైతన్యరథం): పేదల కడుపు కొడుతూ అన్నా క్యాంటీన్లు గత ప్రభుత్వం మూసివేసిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కోనసీమ జిల్లా అమలాపురం కేంద్రంలో గురువారం స్థానిక శాసనసభ్యులతో కలిసి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... నియోజకవర్గంలో నాడు టీడీపీ అధికారంలో లేకపోయినా స్థానిక శాసనసభ్యులు, దాతల సహకారంతో పేదలకు అన్నం పెట్టడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రభుత్వాలు మారిన పేదలకు ఉపయోగపడే పథకాలు కొనసాగించాలన్నారు. గత ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించి అన్నా క్యాంటీన్లు మూసివేసిందని విమర్శించారు. ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభానికి తొలి సంతకం చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 202 అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని, మరో 70 కేంద్రాలు నియోజకవర్గ పరిధిలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**నాణ్యమైన ఆహారం లభ్యం**

ప్రస్తుత రోజుల్లో రోడ్డు పక్క బంకులో టీ తాగాలన్నా రూ.10కి తక్కువ తీసుకోవడం లేదని, అలాంటి కేవలం రూ.5లకే నాణ్యమైన భోజనం పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి రూ.5లు చొప్పున మొత్తం రూ.15తో కడుపు నిండుతుందన్నారు.

# లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం

ఉండి (చైతన్యరథం): తక్కువ ఖర్చుతో రైతుల కు లాభసాటి వ్యవసాయం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా ప్రత్యేకాధికారి, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. ఉండి మండలం మహదేవపట్నం గ్రామ సచివాలయాన్ని బుదవారం ఆయన పరిశీలించారు. అధి కారులతో సమీక్షించారు. పశ్చిమ గోదావరి జిల్లా ధాన్యా గారానికి పుట్టినిల్లు అన్నారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని, ఎన్సీ పేటలో లేఅవుట్లు, గ్రామసచివాలయం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. లాభసాటి వరి వంగడాలు అందించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం కృషిచేయాలని సూచించారు. పరిశోధనలను విస్తృతం చేసి రైతులకు మేలైన వరి, హార్టికల్చర్ వంగడాలను అందించాలని సూచించారు. మిల్లెట్ల సాగు, అంతర పంటల సాగుపై రైతులలో అవగాహన కల్పించాలని సూచించారు. మహ దేవపట్నంలో డంపింగ్‌యార్డు పరిశీలించి సర్పంచ్ వెంకట సుబ్బలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

పెరవలి (చైతన్యరథం): పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని మంత్రి కందుల దుర్గేశ్ గురువారం దర్శించుకున్నారు. తొలుత మంత్రికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి వెంట పారిశ్రామికవేత్త భూపతి రాజు వరాహ వెంకట సూర్యనారాయణ రాజు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ భూపతి రాజు రవి వర్మ, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# పాయకరావుపేటలో ఘనంగా మినీ మహానాడు

**●రాష్ట్ర హోంమంత్రి అనిత ఆధ్వర్యంలో వేడుకలు**



పాయకరావుపేట (చైతన్యరథం): తెలుగువారిఆత్మ గౌరవం నినాదంతో ఏర్పడిన టీడీపీ 42 సంవత్సరాల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడిందని, ఎంతో మంది ఎన్నో కుట్రలు చేసి పార్టీని లేకుండా చేయాలని ప్రయత్నించినా ప్రజల మద్దతుతో నిలబడిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన అనకాపల్లి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మినీ మహానాడుకు ఇంత మంది స్వచ్ఛందంగా తరలిరావడం సంతోషంగా ఉందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు పార్టీకి అత్యంత బలంగా ఉన్నాయని, రాష్ట్ర విభజన ద్వారా టీడీపీ లేకుండా చేయాలని ప్రయత్నించిన వారే భంగపడ్డారని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీని రెక్కల కష్టంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి కులం, మతం, ప్రాంతం పేరుతో విభజించి కుట్రలకు పాల్పడి అధికారంలోకి వచ్చాడని, టీడీపీకి అండగా నిలిచేవారిని అణచివేయాలని ప్రయత్నించారని, బీసీ నేతలైన అచ్చెన్నాయుడు, యనమల, అయ్యన్న లాంటి నేతల గొంతు నొక్కేయాలని అక్రమ కేసులతో వేధించారని అన్నారు. పార్టీకి అండగా నిలిచే బీసీ వర్గాలకు చెందిన కార్యకర్తల పీకలు కోసి చంపారు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో రాష్ట్రం ఘోరంగా నష్టపోయిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు చంద్రబాబుని జైల్లో పెట్టి వేధించారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజా బలంతో మళ్ళీ అధికారంలోకి వచ్చామని, సంక్షేమాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నామని, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి వంటి పథకాలతో ప్రజల కోసం పని చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో అనకాపల్లి జిల్లాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామని, అమరావతి, పోలవరం పనులతో రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీఆర్సీ మీటింగ్‌లో జిల్లా సమస్యలపై సమగ్రంగా చర్చిస్తున్నామని, వాటిని సాకారం చేసేలా చర్యలు చేపట్టామన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించేలా అందరితో ముఖ్యమంత్రిని కలుస్తామని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి శని పట్టిందని, మద్యం కుంభకోణంలో దోపిడీ మొత్తం బయటకు వస్తుండటంతో ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాని స్థితిలో జగన్ ఉన్నారని అన్నారు. రాష్ట్ర సంపద కాపాడటం టీడీపీ లక్ష్యమన్న కొల్లు రవీంద్ర... రాష్ట్ర సంపద దోచుకున్న వారు ఎప్పటికైనా జైలుకు పోవడం ఖాయమన్నారు.

# వినుకొండలో ఈ నెల 31న మెగా ఉద్యోగ మేళా

**●మెగా ఉద్యోగ మేళా గోడపత్రికలు విడుదల చేసిన జీవీ, మక్కెన**



నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన గోడపత్రికలను గురువారం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన విడుదల చేశారు.

వినుకొండ (చైతన్యరథం): యువత కోసం ఈ నెల 31న వినుకొండలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఐదేళ్ల పాటు పరిశ్రమలను చావుదెబ్బ తీసి, ప్రభుత్వ ఉద్యోగాలను పేరపెట్టిన జగన్ నిరుద్యోగులను నరకయాతనకు గురిచేశారని వాటన్నింటినీ ఇప్పుడు సరిదిద్దుతున్నామన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలు, నిర్వాకంతో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పననే మొదటి ప్రాధాన్యంగా తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మేళాలో 25 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చేసిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 99512 14919, 91005 66581, 77029 21219 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఐటీ, ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చర్, సాఫ్ట్‌వేర్, రిటైల్ రంగాలకు చెందిన కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు.

# దమ్ము ధైర్యం వుంటే ఎమ్మెల్యే జగన్ నా సవాల్ స్వీకరించాలి

**●అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడు... ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్**



ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): లిక్కర్ స్కామ్ ఎవరి హయంలో జరిగిందో పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడులో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తను ఒక ఎంపీని అని.. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి తన స్థాయి కాదని, తన స్థాయి కానీ వ్యక్తుల గురించి మాట్లాడటం ఇష్టం లేదన్నారు. కానీ జగన్ మాట్లాడటం వల్ల ఇప్పుడు తాను స్పందించాల్సి వచ్చిందన్నారు. తను ఎవరికి సమాధానం చెప్పనవసరం లేదని... కేవలం సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు మాత్రమే సమాధానం చెబుతానన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సీఏ కన్వెన్షన్‌లో గురువారం ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ సభాధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... తెలుగు తమ్ముళ్లపై వైసీపీ గుండాల దౌర్జన్యాలు, దాడులు ఆగలేదన్నారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా విజయవాడకి చెందిన వైసీపీ గుండా రౌడీ మూకలతో అలజడి సృష్టించాలని చూస్తే ఎ.కొండూరులోనే నిలిపివేసి పోలీసులకు అప్పగించటం జరిగిందన్నారు. క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తారని అందుకే పోలీసులకి అప్పచెప్పటం జరిగిందన్నారు. జగన్ అండ్ బ్యాచ్‌కి డ్రామాలు ఆడటం బాగా అలవాటుగా మారిందని, అందుకే కౌన్సిలర్లు దాచిపెట్టి కొత్త డ్రామా ఆడి మరోసారి అట్టర్ ఫ్లాప్ అయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ లా సూట్‌కేస్ కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు. బ్లూ మీడియాలో తనకి కంపెనీలు వున్నట్లు రాసిన ఆ కంపెనీలు ఎక్కడ వున్నాయో చెప్పాలని ప్రశ్నించారు.

## దేశరాజకీయాల్లో టీడీపీది కీలకపాత్ర

టీడీపీ ఆవిర్భావం నుంచి దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ సంక్షేమ పథకాలకు బాటలు వేస్తే... సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేసి రాష్ట్రాన్ని ముందుకి నడిపిస్తున్నారని తెలిపారు. దేశంలో రెండు నదులు అనుసంధానం చేసి దేశానికి మార్గదర్శకుడిగా నిలిచిన నాయకుడు చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. ఇక ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# వ్యాపార, వాణిజ్యవర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం : ప్రత్తిపాటి




చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాలవారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ కార్యకలాపాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరి వేధింపులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు స్థానం లేదని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, కొత్తమసు శ్రీనివాసరావు ,అరెకట్ల కోటేశ్వరరావు, కొప్పురావూరి రాధాకృష్ణ మరియు సభ్యులతో ప్రత్తిపాటి ప్రమాణం చేయించిన అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో అన్నివర్గాల వారు ఉన్నారని, కూటమిప్రభుత్వంలో వ్యాపారులకు అవసరమైన అన్ని సహాయసహకారాలు అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. వ్యాపారులు ఎలాంటి అభద్రతాభావానికి లోనుకాకుండా తమ పనులు చేసుకోవచ్చున్నారు. గతంలో నియోజకవర్గంలో వ్యాపారుల్ని, ప్రజల్ని భయపెట్టిన వారు ఇప్పుడు కనిపించకుండా పోయారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. వ్యాపారులు కష్టపడి పనిచేసుకోవడంతో పాటు, తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాల్లో పదిమందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. రాజకీయాలు, వర్గాలకు, అభిప్రాయబేధాలకు అతీతంగా ఛాంబర్ కామర్స్ కార్యకలాపాలు కొనసాగాలని ప్రత్తిపాటి వ్యాపారులకు సూచించా రు. ప్రభుత్వం వ్యాపార, వాణిజ్యవర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తోందన్న ప్రత్తిపాటి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా వ్యాపారరంగంలో అడుగుపెట్టాలనుకునేవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన మంచి రోడ్లు, రవాణా సౌకర్యం చిలకలూరిపేటకు ఉందని, భూమి, నీటి వసతులు మరో అనుకూలతని ప్రత్తిపాటి వ్యాపార వర్గాలకు సూచించారు. ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు, అనుభవం గడించిన వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచి, వారిని ప్రోత్సహించాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, తుబాటి శ్రీహరి తదితరులున్నారు.

# ఏపీ నుంచి వారణాసి, శ్రీలంక, దుబాయ్‌కు ప్రత్యేక విమానాలు



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ పోర్టుల అభివృద్ధి, కొత్త విమాన సర్వీసులపై ప్రభుత్వం దృష్టి సారించింది. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విమాన రాకపోకలు పెంచాలని నిర్ణయించింది. రాష్ట్రం నుంచి మరిన్ని దేశాలకు విమానాలు నడిపేందుకు కేంద్రం ద్వారా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టు అభివృద్ధి కమిటీ గురువారం సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్, ఎయిర్‌పోర్టు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ... 2028 నాటికి విజయవాడ నుంచి దేశ, విదేశాలకు విమానాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారణాసి, శ్రీలంక, దుబాయ్‌కి పత్యేక విమానాలను సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విజయవాడ నుంచి సింగపూర్, థాయ్ లాండ్‌కు నేరుగా వెళ్లేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసు కోసం సీఎం చంద్రబాబు నాయుడు కోరామని చెప్పారు. కొత్త టెర్మినల్ భవనం 70 శాతం పూర్తియిందన్నారు. మరో నాలుగు నెలల్లో టెర్మినల్ భవనం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విమాన ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి వివిధ ప్రదేశాలకు కొత్త విమాన సర్వీసులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎయిర్ పోర్టు డిజైన్ ఉంటుందని కేశినేని శివనాథ్ తెలిపారు.

## ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవుతుందన్న పత్రికల కథనాలు అవాస్తవం



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గత కొద్ది రోజులుగా ఒంగోలులోని ట్రిబుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల దృష్ట్యా ఈ అంశంపై ట్రిబుల్ ఐటీ క్యాంపస్ అధికారులతో గురువారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. దీనికి సంబందించి అన్ని విషయాలు మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌ని రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ ఎస్ ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారు. కానీ ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోంది. అందువల్ల రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌కి మార్చడం జరుగుతుంది. ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ఫైనల్ విద్యార్థులు యధావిధిగా ఇక్కడే కొనసాగుతారు. విద్యార్థులు తల్లితండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కి భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి. కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

- పరిశ్రమల కల్పనతోనే రాష్ట్ర ప్రగతి... నిరుద్యోగ సమస్యకు పరిష్కారం
- పార్లమెంట్ స్థాయి మినీ మహానాడులో అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, చిత్తూరు ఎంపీ దుగ్గుమళ్ల



చిత్తూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ఏపీ గ్రీన్ ఎనర్జిటిక్‌గా రూపాంతరం చెందతుందన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభల నేపథ్యంలో గురువారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పార్లమెంటు స్థాయి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మహానాడులో 27 ప్రతిపాదనలను తీర్మానించి, ఆమోదం తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఆమోదం పొందిన తీర్మానాలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధిష్టానానికి, మహానాడు కమిటికీ పంపించనున్నట్లు పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ తెలియజేశారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని తామంతా బలపరచాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేని వైసీపీ.. పనిచేసే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, వైసీపీ నాయకులు చేస్తున్న నిరాదరణ ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి, తెలుగుదేశంపార్టీ ప్రాధాన్యత నివ్వడంతోపాటు వారి సేవలను గుర్తించి, గౌరవిస్తుందని చెప్పారు.

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ...** ప్రజా సంక్షేమం కోరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకొస్తున్న సంస్కరణలు భావితరాల భవిష్యత్తుకు గట్టి పునాదులేస్తాయని, ఆంధ్రప్రదేశ్ రూపురేఖలను మారుస్తాయని తెలియజేశారు. ఆ దిశగా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఇప్పటికే రాష్ట్రానికి వేలకోట్ల పెట్టుబడును తెచ్చి, పరిశ్రమల కల్పనకు నడుం బిగించారని చెప్పారు. వీటన్నింటికీ ఇప్పుడే బీజం పడిందని, రెండేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. అంతేకాకుండా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవుండదన్నారాయన. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ఎంపీగా తాను, ఎమ్మెల్యేలు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ.., ప్రజా సేవకు అంకితమయ్యామని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు ప్రగతి విషయంలో తాను ఎప్పుడు రాజీ పడనని, కేంద్రం నుంచి రావలసిన నిధులను రాబట్టి.., చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధికి తోడ్పడుతానన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., సూపర్ సిక్స్ పథకాల ఫలాలను ప్రజలకు అందించాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. కడప వేదికగా జరుగుతున్న మహానాడును జయప్రదం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు.

**నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ మాట్లాడుతూ...** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన మనుగుడు కోసమే కుట్రలు పన్నుతున్నారనీ.. ఎన్ని కుయుక్తులు పనినా... ప్రజాదరణ పొందిన కూటమి ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరన్నారు. నేరాలు ఘోరాలు చేసిన వైసీపీకి భవిష్యత్తు లేదన్నారు. ఎప్పుడూ అసత్య ఆరోపణలు చేసే రోజా గురించి మాట్లాడడం అనవసరమన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేదన్నారు.

## ఎస్ఎన్‌పాడులో ఘనంగా మినీమహానాడు



సంతనూతలపాడు (చైతన్యరథం): పేదలకు అండగా నిలిచే పార్టీ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్లో జరిగిన సంతనూతలపాడు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటేందుకు ఎన్టీర్ స్థాపించిన పార్టీ నేటికి 42 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు కడపలో జరగబోయే టీడీపీ పెద పండుగ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. కూటమి పాలనతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తేనెటి కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ దెబ్బకు చిగురుటాకులా వణికిన పాకిస్థాన్

- ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ పలమనేరులో ర్యాలీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి




పలమనేరు (చైతన్యరథం): భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిగురుటాకులా వణికిపోయిందని, యుద్ధం కొనసాగితే నామరూపాలు కోల్పోతామనే భయంతోనే పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎన్.అమరనాథ్‌రెడ్డి సతీమణి రేణుకారెడ్డి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సింధూర్ విజయంతో హీరోగా ప్రధానమంత్రి మోదీ నిలిచారని కొనియాడారు. గురువారం పలమనేరులో నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఏమ్మెల్యే సతీమణి రేణుకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుకారెడ్డి మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా పెహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం పేరు అడిగి భార్యాబిడ్డల ఎదుటే హిందువులను దారుణంగా హతమార్చడం దారుణమన్నారు. కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కూడా ఉగ్ర తూటాలకు బలియ్యారని, అనంతపురం జిల్లాకు చెందిన సైనికుడు మురళీనాయక్ మృతి ఎంతో కలిచి వేసిందని, ప్రతి భారతీయుడి గుండె తరుక్కుపోయే ఘటన ఇది అని అన్నారు. పాక్ ఉగ్రవాదుల దుశ్చర్యపై ఆపరేషన్ సింధూర్ తో భారతదేశం సత్తా చాటిందని, లక్షలాది మంది సైనికులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ మన కోసం సరిహద్దులో ప్రాణాలొడ్డి పోరాడుతున్నారని, త్రివిధ దళాలకు దేశమంతా అండగా ఉంది..వారికి మన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పి నరేంద్ర మోదీ హీరోగా నిలిచారని, భారతదేశం జోలికొస్తే తాట తీస్తామని హెచ్చరికను శత్రుదేశంతో పాటు ఉగ్రవాదులకు పంపించారని అన్నారు. బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్ గడగడలాడింది. మరో 48 గంటలు యుద్ధం కొనసాగివుంటే పాకిస్థాన్‌లోని ఎయిర్ బేస్‌లు మొత్తం ధ్వంసమయ్యేవి... ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్నారు. టెర్రరిస్టులను పోషించే తమకు ఈ గతి పట్టిందని ఆ దేశ సైనికాధికారులు తలలు బాదుకుంటున్నారని, భారతదేశమంతా ఐకమత్యంగా ఉందని, కులమతాలకు అతీతంగా ఒకే తాటిపై నడుస్తామని అన్నారు.

# ఏపీకి చేరుకున్న నాలుగు కుంకీ ఏనుగులు

చిత్తూరు (చైతన్యరథం): జిల్లాలో మద గజాలను కట్టడి చేసేందుకు కర్ణాటక నుంచి బయల్దేరిన 4కుంకీ ఏనుగులు బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పలమనేరు చేరుకొన్నాయి. ఒక్కో ఏనుగును ఒక్కో లారీలో తీసుకువచ్చారు. పలమనేరు చేరుకొన్న కుంకీ ఏనుగులను ముసలిమడుగు వద్ద సిద్ధం చేసిన ఎలిఫెంట్ క్యాంప్ ప్రాంతానికి తరలించారు.దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఏనుగులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంటలను నాశనం చేయడంతో పాటు రైతులను సైతం తొక్కి చంపి వేసిన ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల సాయంతో మదగజాల పనిబట్టాలని అటవీశాఖ నిర్ణయించింది. ఏనుగులు అటవీ సరిహద్దు గ్రామాల వద్దకు వచ్చినప్పుడు కుంకీ ఏనుగుల సాయంతో వాటిని లోతట్టుప్రాంతాలకు తరిమివేయడంతో పాటు ఒంటరిగా తిరుగుతున్న ఏనుగులను ఈ ఎలిఫెంట్ క్యాంప్ ప్రాంతానికి కుంకీల సాయంతో తీసుకువచ్చి బంధించేందుకు క్రాల్స్ కూడా సిద్ధం చేశారు.



## విశాఖలో మరోసారి వెలుగుచూసిన కోవిడ్-19

విశాఖపట్నం (చైతన్యరథం): దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఏపీలో కోవిడ్ 19 తొలి కేసు నమోదు కావడం కలకలం రేపింది. విశాఖపట్నానికి చెందిన ఓ మహిళకు కరోనా నిర్ధారణ అయింది. విశాఖలోని మద్దెలపాలెంకు చెందిన ఓ మహిళకు గత రెండు రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్ళింది. అనుమానం వచ్చిన వైద్యులు ఆమెకు ఆర్టీపీసీఆర్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. సదరు మహిళను వారం రోజుల పాటు హెూం క్వారంటైన్‌లో ఉంచారు వైద్యాధికారులు. కాగా ఆమె భర్తకు, పిల్లలకు కూడా పరీక్షలు నిర్వహించగా వారికి నెగెటివ్ వచ్చినట్టు వైద్యులు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాస్త అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని, బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని సూచించారు.

# ఐకమత్యంతో నడుద్దాం... స్థానిక సంస్థల్లో ఏకపక్ష విజయం సాధిద్దాం

**●పార్టీ శ్రేణులకు పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ పిలుపు**



రాయదుర్గం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యులు ఐకమత్యంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుందామని పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అనంతపురం ఏంవైఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన తెలుగుదేశంపార్టీ జిల్లా మహానాడులో ఆయన మాట్లాడారు. ప్రతి చోటా అసంతృప్తి, భేదాభిప్రాయాలు ఉన్నట్లే పార్టీలోనూ చిన్నచిన్న అభిప్రాయభేదాలు సర్వ సాధారణమన్నారు. వాటిని పెద్దవి చేసుకోకుండా కలిసి మెలిసి పార్టీనీ సమిష్టిగా ముందుకు తీసుకెళ్లడానికి బాటలు వేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటానికి మంత్రి లోకేష్‌బాబు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ యేర్పాటు చేశారన్నారు. పెద్దపెద్ద కంపెనీలను ఆకర్షించి రాష్ట్రంలో విరివిగా పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి ఇరువురు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అలాంటి వారి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎంతో గర్విస్తున్నారాన్నారు. రాష్ట్రం కోసం వారుచేస్తున్న శ్రమకు గుర్తింపుగా మనం కూడా పార్టీ బలోపేతానికి ఐకమత్యంతో ముందుకు నడవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మ్రోగించాలన్నారు. రాయలసీమ జిల్లాలకు అతి ముఖ్యమైన హంద్రీనీవా ప్రాజక్టును వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఆర్థికశాఖ నిర్వహణ అత్యంత బాధ్యతతో కూడుకున్నది, క్లిష్టమైనదన్నారు. ఎన్నో వాటికి నిధులు సకాలంలో అందించే గురుతర బాధ్యత చేపట్టిన మంత్రి హంద్రీనీవాకు నిధుల కేటాయింపులో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రాజెక్టులో అంతర్భాగమైన బిటీపి, పేరూరు, 36సీ ప్యాకేజీ పనులు పూర్తి చేయగలిగితే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. గత వైకాపా పాలనలో టీడీపీ నాయకులు మొదలు కార్యకర్తల వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. వైకాపా ఆగడాలను, అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పడిన వారి శ్రమకు తప్పక తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పాస్టర్లకు అండగా టీడీపీ : స్వామిదాస్

పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలోని పాస్టర్లు అందరికి టీడీపీ అండగా ఉంటుందని రాష్ట్ర టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు స్వామిదాస్ పేర్కొన్నారు. పుట్టపర్తిలోని గ్రేస్‌బాబిస్ చ ర్చిలో పలువురు పాస్టర్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నపాస్టర్ల వేతనాలను ప్రభుత్వం విడుదల చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,427 మంది పాస్టర్లకు ఏడునెలల గౌరవ వేతనం ఒకేసారి వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. టీడీపీ అధికారంలో ఉంటేనే క్రైస్తవుల అభివృద్ధి సాధ్యమన్నారు. క్రైస్తవుల సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వ పలురకాల పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. పాస్టర్లకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో క్రిస్టియన్ సెల్ నాయకులు శ్యాముల్, పుట్టపర్తి ఫాస్టర్ అసోషియేషన అధ్యక్షుడు జోసఫ్, ఫాస్టర్లు డేనియల్, డేవిడ్, జానమార్కు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



కడప (చైతన్యరథం): కడప జిల్లాలో ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు మహానాడు నిర్వహించనున్నారు. కడప శివారులోని పబ్బాపురం వద్ద 125 ఎకరాల్లో మహానాడు బహిరంగసభ నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 5 లక్షల మందితో మహానాడు నిర్వహించేలా జన సమీకరణ చేయాలని ఇప్పటికే పార్టీ నిర్ణయించింది. ఈ మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ 19 కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కడప జిల్లా పబ్బాపురం వద్ద మహానాడు ఏర్పాట్లను గురువారం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, బీటెక్ రవి, నెల్లూరు ఎంపీ వెమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మహానాడు ప్రాంగణంలో చేపడుతున్న పనులపై సమీక్ష నిర్వహించిన నేతలు వేదిక నిర్మాణం, భద్రతా ఏర్పాట్లు పక్కాగా మార్గనిర్దేశం చేశారు.

# పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికి అన్యాయం జరగదు

**●ఇది మీరిచ్చిన విజయం.. మీ కోసమే పని చేస్తాను**

**●పరిటాల రవి స్ఫూర్తితో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేసుకుందాం**

**●మినీ మహానాడు వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**



రాప్తాడు (చైతన్యరథం): పసుపు జెండా మోసి.. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం వద్ద ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, అబ్జర్వర్ కృష్ణమ్మ, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, వివిధ విభాగాల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా తిరుమల దేవర, ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు హాజరయ్యారు. అక్కడ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన తర్వాత మహానాడుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తాను ఈ విధంగా వేదిక మీద మాట్లాడుతున్నానంటే దానికి కారణం ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు. ఆరోజు పరిటాల రవీంద్రని ఎన్టీఆర్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఆ తర్వాత ఇక్కడ పార్టీని రవి ఎంతో బలంగా మార్చారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకూడదని కొందరు అడ్డుపడినా ఎన్టీఆర్ పరిటాల రవికి మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆ తర్వాత నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఐదేళ్ల పాటు మంత్రిగా అవకాశం వచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు వలనేనన్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడ్డారన్నారు. వైసీపీ ఎన్ని కష్టాలకు గురి చేసినా, కేసులు పెట్టినా బెదరకుండా పార్టీలో పని చేశారన్నారు. వారి కష్టం వలన నాకు భారీ మెజార్టీ వచ్చిందన్నారు. నా గెలుపు కోసం పని చేసిన ఏ ఒక్క నాయకుడు, కార్యకర్తలను మరవనన్నారు. ఇప్పటికే కొంత మందికి వివిధ రూపాల్లో న్యాయం జరిగిందని.. ఇంకా మిగిలిన వారికి కూడా ఈ నాలుగేళ్లలో కచ్చితంగా న్యాయం చేస్తానన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న విషయాల్ని మనసులో పెట్టుకోవద్దని.. అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయం అని.. మీ కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు.

**రాప్తాడులో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తోంది**

గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది మచ్చుకైనా కనిపించలేదన్నారు. పైగా వచ్చిన పరిశ్రమలు వెళ్లగొట్టి.. భూములు కాజేస్తూ.. పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ఒక నెలకు 47వేల 186మందికి, సుమారుగా 21 కోట్ల 9లక్ష రూపాయలు పంపిణీ ఇస్తున్నామన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు ద్వారా 42 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మాణం, 108 కిలోమీటర్లు బి.టి.రోడ్లు నిర్మాణం మొత్తం వంద కోట్ల వరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద ఇంతవరకు 269 లబ్ధిదారులకు గాను 2 కోట్ల 60 లక్షలు పంపిణీ చేశామని.. ఎల్ఓసీ కింద ముగ్గురికి 11 లక్షల 25 వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్బన్ సిటీ, తోపుదుర్తి, గొరిదిండ్ల, ముత్తవకుంట్ల గ్రామాలలో 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం, వందల సంఖ్యలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, గోకులం షెడ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లు 10ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు వచ్చేలా చేశామన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. మొదటి సంతకమే మెగా డీఎస్సీ పైన పెట్టారు.. 16 వేలకు పైగా టీచర్ పోస్టులు,రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు, ప్రజల ఆస్తిని కాజేసే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.

**పరిటాల రవి స్ఫూర్తితో పని చేయండి.. అధ్యక్షుడు, అబ్జర్వర్**

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఎక్కడైనా గుర్తొచ్చేది పరిటాల రవీంద్ర పేరు అని.. ఆయన ఒక బ్రాండ్‌గా మారారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ కృష్ణమ్మ అన్నారు. ఆయన ఏవిధంగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నిలబడ్డారో.. మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# అమరావతిపై విషం చిమ్ముతున్న జగన్ : పయ్యావుల

అనంతపురం (చైతన్యరథం): మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమరావతిపై విషం చిమ్ముతున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకోవడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ తన అస్తిత్వం కాపాడుకోవటానికి ఉన్నవి, లేనివి చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన మాటలు వింటుంటే ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నట్లుగా ఉందని మండిపడ్డారు. జగన్ మీడియా సమావేశం పెడుతున్నారంటే నాలుగు సలహాలు ఇస్తారని తాము అనుకున్నామని చెప్పారు. గురువారం అనంతపురం జిల్లాలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. లిక్కర్ పాలసీ అక్రమమని ఆయన అంటున్నారని ఇవాళ ఉన్నది మీ నాన్న హయాంలో ఉన్నది ఒక్కటే పాలసీ అని.. అప్పుడు స్కాం కనిపించలేదా అని ప్రశ్నించారు మంత్రి పయ్యావుల కేశవ్. జగన్ పాలనలో గ్రామస్థాయి నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు కప్పం కట్టారని ఆరోపించారు. ల్యాండ్, మైన్స్, సాండ్, వైన్స్ అన్ని స్కాములు జరిగింది జగన్ హయాంలోనేనని విమర్శలు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ఖర్చు మూడింతలు అయిందని అన్నారు. జగన్‌కి ఎక్కడో భయం కలిగి ఈ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. 3.5 లక్షల ఎకరాలకు ఏ ఆధారం లేకుండా ఫ్రీ హోల్డ్ చేశారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. విశాఖపట్నాన్ని నాశనం చేశారు, పరిశ్రమలను తరిమేశారని ఫైర్ అయ్యారు మంత్రి పయ్యావుల కేశవ్. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని అన్నారు. అనంతపురంలో రూ. 22 వేల కోట్లతో రెవెన్యూ వచ్చిందని ప్రకటించారు. ఐదేళ్ల పాలనలో రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు చేశారని ఆరోపించారు. రూ.3.5 లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి రాకుండా ఆపారని చెప్పుకొచ్చారు. జగన్ చేసిన అప్పులకు వడ్డీ కోసం తాము అప్పులు చేయాల్సి వస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి రూపాయికు ఎకరా భూమిని పరిశ్రమలకు కట్టబెట్టారని ఇదొక పాలసీనా అని ప్రశ్నించారు.. మీ లాగా మూడు లక్షల ఎకరాలను తమ ప్రభుత్వం కొట్టేయలేదని స్పష్టం చేశారు మంత్రి పయ్యావుల కేశవ్. రూ.9,600 కోట్లు పలు పరిశ్రమలకు బకాయిలు చెల్లించలేదని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ హయాంలో లక్షకు పైగా పిల్లలు డ్రాపౌట్ అయ్యారని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలన రాష్ట్రానికి హానికరమని మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా మండిపడ్డారు.



# పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

- సిందూరం భగ్నమంటే ఫలితం ఇలానే ఉంటుంది
- ఉగ్రదాడులకు పాక్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- ప్రధాని మోదీ హెచ్చరిక
- 108 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభం



బికనీర్: మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చో బెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 23నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి గురువారం అమృత్ భారత్ స్టేషన్లను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని మాట్లాడారు. సిందూరం భగ్న మంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. భారత్ దాడులకు పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ధ్వంసమై ఇప్పుడు ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టం చేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన సింధూ నది నీరు ఇక పాకిస్థాన్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదని ప్రధాని మోదీ హెచ్చరించారు.

భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపా యాల కల్పన కోసం భారీస్థాయిలో కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునీకరి స్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్య క్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పున ర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు.

**108 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభం**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 108 అమృత్ భారత్ స్టేషన్లను ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి, జాతికి అంకితమిచ్చారు. ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ రైల్వే స్టేషన్ల ముఖద్వారాలు, ప్రధాన భవనాల నిర్మాణం చేపట్టారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాళ్లు, టికెట్ బుకింగ్ కౌంటర్లు, టాయిలెట్లను పునర్నిర్మించారు. సైన్ బోర్డులు బోర్డులు ఏర్పాటు చేశారు.

ఇందులో తెలంగాణాలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత పాఠశాల విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. యూపీలో 19, గుజరాత్లో 18, మహారాష్ట్రలో 15, రాజ స్థాన్లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ పాల్గొన్నారు.

## ముందు మీ సంగతి చూసుకోండి

- బంగ్లాకు అసోం సీఎం కౌంటర్



గువాహటి: ముందు మీ దేశం సంగతి చూసుకోవాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ గట్టి హెచ్చరిక జారీ చేశారు. మన సిలిగుడి కారిడార్ (చికెన్ నెక్) విషయంలో బంగ్లా అనుసరిస్తోన్న విధానాలను ఉద్దేశించి ఈ హెచ్చరికలు చేశారు. చికెన్ నెక్ కారిడార్‌గా పిలిచే పశ్చిమ బెంగాల్‌లోని ఈ ప్రాంతానికి కేవలం 100 కి.మీ. దూరంలో ఉన్న బంగ్లాదేశ్‌లోని లాల్‌మోనిర్హాట్ ఎయిర్‌బేస్‌ను పునరుద్ధరిం చేందుకు ఆ దేశానికి చైనా సహాయం చేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని ఉద్దేశించి సీఎం హిమంత మాట్లాడుతూ..మన దగ్గర ఒక చికెన్ నెక్ ఉంది. కానీ బంగ్లాదేశ్ వద్ద రెండు చికెన్ నెక్‌లు ఉన్నాయి. మనదానిపై దాడిచేస్తే.. మనం రెండింటిపై చేస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌కులోని అతిపెద్ద పోర్ట్ సిటీ చిట్టగాంగ్ నుంచి ఆ దేశ ప్రధాన భూభాగాన్ని కలుపుతున్న సన్నటి భాగాన్ని, మేఘాలయ -పశ్చిమబెంగాల్ సరిహద్దుల్లో దినాజ్‌పూర్ మధ్యలో ఉన్న రంగపూర్ కారిడార్‌లను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే మన సైన్యం పరాక్రమాన్ని హిమంత బంగ్లాకు గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. మనపై దాడి చేయాలంటే బంగ్లా 14 జన్మలు ఎత్తాలని విమర్శించారు. ఈశాన్య భారత్‌లోని ఎనిమిది రాష్ట్రాలకు వెళ్లేందుకు రైలు, రోడ్డు మార్గాలు సిలిగుడి కారిడార్ నుంచి వెళతాయి. దీంతోపాటు కీలక పైప్‌లైన్లు, కమ్యూనికేషన్ కేబుల్స్ కు ఇదే మార్గం. పశ్చిమ బెంగాల్లో ఉన్న ఈ ప్రాంతంలో కొంత భాగం కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. ఈ ప్రాంతం నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లకు బాగా దగ్గరగా ఉంటుంది. చైనాకు చెందిన చుంబీ లోయ దీనికి అత్యంత సమీపంలోనే ఉంది. ఈ ప్రదేశం పై దాడి చేసి భారత్ నుంచి ఈశాన్య రాష్ట్రాలను వేరుచేసే ప్రమాదం ఉందని సైనిక వ్యూహకర్తలు కొన్ని దశాబ్దాలుగా ఆందోళన చెందుతున్నారు. ఇదే జరిగితే ఈశాన్య ప్రాంతాల్లోని సైనిక దళాలకు సరఫరాలు కష్టమైపోతాయి. డొక్లాం ట్రై జంక్షన్ వద్ద చైనా రోడ్డు నిర్మాణాలను భారత్ దళాలు అడ్డుకోవడానికి గల ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం చైనా పర్యటనకు వెళ్లిన బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌తో భూపరివేష్టితమైన భారత ఈశాన్య రాష్ట్రాలకు సముద్రానికి చేరుకోవడానికి మార్గం లేదని, ఆ ప్రాంతానికి తామే రక్షకులమంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై భారత్ అప్పట్లోనే తీవ్రంగా స్పందించింది.

## కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదు

- విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమ ణలో అమెరికా ప్రమేయం లేదని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. మే 10న జరిగిన అవగాహన ఒప్పందం న్యూఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితమని స్పష్టం చేశారు. రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్ ద్వారా చర్చించినట్లు చెప్పారు.

కాగా, భారత్-పాక్ అణుయుద్ధాన్ని ఆపానని, కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి నుంచీ ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య సంధి తన ఘనతే అని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఆయుధాలు ఎగుమతి చేస్తోన్న రెండో అతి పెద్ద దేశం నెదర్లాండ్స్‌కు చెందిన టీవీ ఇంటర్వ్యూలో మన విదేశాంగ మంత్రి శంకర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపాయని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ప్రక్రియలో అమెరికా ఎక్కడ ఉంది..అని ఇంటర్వ్యూలో జైశంకర్‌ను ప్రశ్నించగా.. 'అమెరికా.. అమెరికాలోనే ఉంది' అంటూ సూటిగా బదులిచ్చారు. ఉద్రిక్తల సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ప్రధాని మోదీతో మాట్లాడినట్లు చెప్పారు. ఆ దేశ విదేశాంగ మంత్రి తనతో ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. అమెరికానే కాకుండా పశ్చిమాసియా, ఇతర దేశాల నాయకులు కూడా ఉద్రిక్తతలను తగ్గించే లక్ష్యంతో భారత్‌ను సంప్రదించినట్లు జైశంకర్ చెప్పుకొచ్చారు. కాల్పులు ఆగాలంటే వారు (పాక్) నేరుగా మాతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టం చేశాం" అని మంత్రి క్లారిటీ వివరించారు.

ఏవైనా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పుడు.. ఇతర దేశాలు సంప్రదింపులు జరపడం సహజమే అని పేర్కొన్నారు. మే 10న జరిగిన అవగాహన ఒప్పందం న్యూఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పుడు.. ప్రపంచంలోని ఇతర దేశాలు సంప్రదించి తమ ఆందోళనను తెలియజేయడం సహజం. కానీ, కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడం అనేది పూర్తిగా భారత్-పాక్ మధ్య నేరుగా జరిగిన చర్చల ఫలితం. రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్‌లో మాట్లాడుకునేలా మాకు తగిన వ్యవస్థ ఉంది. మే 10న పాక్ ఆర్మీ నుంచి మాకు ఒక సందేశం వచ్చింది. కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నామని దాని సారాంశం" అని జైశంకర్ స్పష్టంచేశారు.

పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జై శంకర్ విమర్శలు చేశారు. మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 28 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు.

## ఈడీ హద్దులు దాటుతోంది

- సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం వ్యాపారం చేసే టాస్మాక్‌పై ఈడీ అధికారులు ఇటీవల సోదాలు జరిపారు. దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈడీ అన్ని హద్దులు దాటుతోందని ఆక్షేపించింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ధర్మాసనం.. టాస్మాక్ (గాలాహిజా) పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తుపై స్టే విధించింది. టాస్మాక్‌లో రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఈడీ.. ఈ ఏడాది మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోదాలు జరిపింది. ఇటీవల మే నెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలకు సంబంధించి రాష్ట్ర పోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. దీనిపై తమిళనాడు సర్కారు హైకోర్టుకు వెళ్లింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఈడీ సోదాలు జరుపుతోందని, విచారణ పేరిట టాస్మాక్ అధికారులను హింసిస్తోందని ఆరోపించింది. ఈ పిటిషన్ ను హై కోర్టు కొట్టివేస్తూ.. ఈడీ దర్యాప్తునకు అంగీకరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈడీ తీరును తప్పుబట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఆగ్రహించింది. ఈ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది.

సుప్రీం ఉత్తర్వులపై డీఎంకే హర్షం వ్యక్తంచేసింది. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలకు ఇది చెంపపెట్టు లాంటిదని దుయ్యబట్టింది. ఆ పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, భాజపాయేతర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని డీఎంకే కార్యదర్శి ఆర్‌ఎస్ భారతి ఆరోపించారు.

## జ్యోతి మల్హోత్రా ట్రావెల్ స్పాన్సరర్.. యూఏఈ కంపెనీ

న్యూఢిల్లీ: దేశానికి సంబంధించిన రహస్య సమాచారం పాకిస్థాన్‌కు చేరవేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.. ఆమె విలాసవంతమైన జీవనం, విదేశీ ప్రయాణాలకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఓ కొత్త విషయం బయటికొచ్చింది. జ్యోతికి స్పాన్సర్‌షిప్ చేసిన సంస్థల్లో యూఏఈకి చెందిన ఓ ట్రావెల్ కంపెనీ ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. జ్యోతి చేసిన పలు వీడియోలకు యూఏఈ ట్రావెల్ కంపెనీ అయిన 'వెగో' స్పాన్సర్ చేసినట్లు సమాచారం. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ గుర్తింపు ఉన్న ఈ కంపెనీకి సింగపూర్, దుబాయ్ వంటి ప్రాంతాల్లో ఆఫీసులున్నాయి. ఈ కంపెనీకి పాకిస్థాన్‌లోనూ కార్యకలాపాలు సాగించేందుకు చట్టబద్ధ లైసెన్స్ ఉన్నట్లు తెలిసింది. అయితే, వెగో పాకిస్థాన్‌కు ఫండింగ్ చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ.. జ్యోతి మల్హోత్రా ట్రావెల్ ఖర్చుల కోసం స్పాన్సరర్‌గా ఉండటంతో అధికారులు దృష్టిపెట్టారు. ఈ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా ట్రావెల్ విత్ జో పేరుతో ఓ యూట్యూబ్ చానెల్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండోనేషియా, బ్యాంకాక్ వంటి దేశాల్లో పర్యటించి వీడియోలు చేసింది. ఆమె యూట్యూబ్ ఖాతాకు దాదాపు 4లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. అయినప్పటికీ ఆమె లగ్జరీ లైఫ్‌స్టైల్ అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దీంతో ఆమె స్పాన్సరర్స్ ఎవరన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## ఒక్క బిడ్డా మిగలదు దానికి మించిన మరో విజయం లేదు

**ఇజ్రాయెల్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు**



ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలతో గాజాలోని సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. బతికున్నవారు ఆకలితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యం లో ఆ నగరం గురించి ఇజ్రాయెల్ నేత మోషే ఫైగ్లిన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఉన్న ప్రతి చిన్నారీ తమకు శత్రువేనని వ్యాఖ్యానించారు. "మా శత్రువు హమాస్, దాని మిలిటరీ వింగ్ మాత్రమే కాదు. గాజాలోని ప్రతిబిడ్డా మాకు శత్రువే. ఆ నగరాన్ని మేం ఆక్రమించుకొని, అక్కడ స్థిర పడాలి. అక్కడ ఒక్క బిడ్డ కూడా మిగ లదు. దానికి మించి మరో విజయం లేదు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై ఐడీఎఫ్ విశ్రాంత చీఫ్ యాయిర్ గొలాన్ మండిపడ్డారు. చిన్నారులను చంపడం హాబీగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈక్రమంలోనే మోషే నుంచి స్పందన వచ్చింది. 2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయెల్- హమాస్‌మధ్య జరుగుతోన్న పోరులో 53 వేలమంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఐడీఎఫ్ చర్యలపై అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతోన్న చర్చలను బ్రిటన్ ఆపివేసింది. మార్చి 2నుంచి గాజాలోకి మానవతా సహాయాన్ని నెతన్యాహు ప్రభుత్వం నిలిపివేసింది. మిత్ర దేశాలనుంచి దౌత్యపరంగా వచ్చిన ఒత్తిడితో పరిమిత మానవతా సాయానికి ఇటీవల నెతన్యాహు అంగీకరించారు. గాజా మొత్తాన్ని తమ నియంత్రణలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

## 'గోల్డెన్ డోమ్'పై చర్చిస్తున్నాం!

**కెనడా ప్రధాని మార్క్ కార్నీ వెల్లడి**



భవిష్యత్తులో తమ గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వా యుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మాణానికి అమెరికా శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దీని నిర్మాణంలో భాగం కావడానికి కెనడా ఆసక్తి చూపుతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పేర్కొన్నారు. దీనిపై తాజాగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్పందించారు. గోల్డెన్ డోమ్‌లో చేరేందుకు చర్చలు జరుపుతున్నామ న్నారు. 'అమెరికా రూపొందిస్తున్న గోల్డెన్ డోమ్‌లో భాగమయ్యేందుకు చర్చలు జరుపుతున్నాం. ఇది కెనడా పౌరుల రక్షణకు మంచి ఆలోచన. భవిష్యత్తులో కెనడా లక్ష్యంగా అంత రిక్షం నుంచి వచ్చే క్షిపణుల ముప్పును ఇది సమర్థంగా ఎదుర్కొంటుంది. దీనిపై ట్రంప్‌తో ఉన్నతస్థాయిలో చర్చ లు జరిపేందుకు చూస్తున్నాం. మేము స్వయంగా ఈ డోమ్‌ను నిర్మించు కోవాలా? లేక అమెరికాతో భాగం కావాలా? అనే దానిపైనా ఆలోచన చేస్తున్నాం' అని కార్నీ పేర్కొన్నారు..

## ఉ.కొరియా యుద్ధనౌకకు డ్యామేజీ

**తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన అధ్యక్షుడు కిమ్**

ఉత్తరకొరియా ఇటీవల 5వేలటన్నుల సామర్థ్యమున్న విధ్వంసక నౌకను రూపొందించిన సంగతి తెలిసిందే. తాజాగా ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రారంభించేందుకు వెళ్లారు. అయితే ఈ క్రమంలోనే అది దెబ్బతింది. ఈమేరకు అక్కడి అధికార మీడియా వివరాలు వెల్లడించింది. చోంగ్జిన్ ఓడరేవులో ఈ యుద్ధనౌక ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి స్వయంగా కిమ్ హాజరయ్యారు. ఆయన యుద్ధనౌకను ప్రారంభిస్తున్న సమయంలో ర్యాంపు నుంచి జారిపో యి... ఫ్లాట్ కార్ కదలకపోడంతో నౌక అడుగుభాగం దెబ్బతింది. దీన్ని కిమ్ తీవ్రంగా పరిగణించారు. సైనికాధికారు లు, శాస్త్రవేత్తలు, షిప్‌యార్డ్ నిర్వాహకు లపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే ఇలా జరిగిందం టూ విరుచుకుపడ్డారు.

దేశ గౌరవానికి భంగం కలిగిందని వ్యాఖ్యానించారు. జూన్‌లో జరిగే పార్టీ కీలక సమావేశానికి ముందు దీన్ని పున రుద్ధరించాలని అధికారులను ఆదే శించారు. ఈ 5 వేల టన్నుల సామర్థ్య మున్న యుద్ధనౌకను గత నెలలో ఉత్తర కొరియా రూపొందించింది. తన నౌకా దళాన్ని బలోపేతం చేసుకోవడంలో ఇది మరో పెద్ద ముందడుగని అక్కడి అధి కార మీడియా పేర్కొంది. అణు సామర్థ్య బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో సహా వివిధ ఆయుధ వ్యవస్థలను నిర్వహించ డానికి దీన్ని రూపొందించినట్టు కిమ్ పేర్కొన్నారు. దీన్ని వచ్చే ఏడాది ప్రారం భంలో నౌకాదళానికి అప్పగించాలని ఆయన నిర్ణయించుకున్నారు.

## దాయాదిపై దౌత్యయుద్ధం ఉగ్రవాదాన్ని రూపుమాపాల్సిందే..

**భారత్‌కు మద్దతుగా యుఎఇ, జపాన్**



పాక్ ప్రాయోజిత ఉగ్రవాద వ్యవహారాన్ని ప్రపంచ దేశాల దృష్టికి తీసుకువెళ్లేందుకు అఖిలపక్ష బృందాలను భారత ప్రభుత్వం విదేశాలకు పంపడం తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జపాన్‌కు వెళ్లిన బృందాలు.. పాక్ దుశ్చర్యలు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆయా దేశాల నేతలకు వివరించే పనిలో నిమగ్నమయ్యాయి. వారినుంచి భారత్‌కు పూర్తి మద్దతు లభిస్తున్నట్టు అక్కడున్న భారత రాయబార కార్యాలయాలు వెల్లడిస్తున్నాయి. శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని అఖిలపక్ష బృందం యూఏఈలో పర్యటిస్తోంది. అక్కడి మంత్రులు, ఎంపీలు, మేధావులతో ఇప్పటికే రెండు కీలక సమావేశాల్లో పాల్గొంది. పాక్‌నుంచి ఎదురవుతున్న ఉగ్ర ముప్పు, ఆపరేషన్ సిందూర్‌ను వివరించింది. భారత్ చేపట్టిన దౌత్యపరమైన కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటించిన యూఏఈ అధికారులు.. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా రూపుమాపాల్సిందేనని ఉద్ఘాటించారు.

జేడీయూ ఎంపీ సంజయ్ ఝా సారథ్యంలో జపాన్‌లో పర్యటిస్తోన్న అఖిలపక్ష బృందం కూడా అక్కడి నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తోంది. జపాన్ విదేశాంగ మంత్రి తకేషి ఇవాయా మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తీసుకున్న చర్యలను ప్రశంసించారు. ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడే వారిని శిక్షించాల్సిందేనన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండగా జపాన్ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## ఖండాంతర అణు క్షిపణిని పరీక్షించిన అమెరికా



అమెరికా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణి మినిట్‌మ్యాన్ -3ను పరీక్షించింది. అధ్యక్షుడు ట్రంప్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ గోల్డెన్ డోమ్ నిర్మిస్తున్నట్టు ప్రకటించిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. కాలిఫోర్నియాలోని వాట్సెన్‌బర్గ్ స్పేస్ బేస్‌లో ఈ పరీక్ష జరిగింది. ఈ క్షిపణి గంటకు 15,000 మైళ్ల వేగంతో.. 4200 కిలోమీటర్లు ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్‌లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్‌కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానికి చేరింది. ఈ పరీక్షపై అమెరికా గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ ప్రకటన విడుదల చేశారు. "ఈ ఐసీబీఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నం" అని పేర్కొన్నారు. అయితే, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు.. పరీక్షకు ఎటువంటి సంబంధం లేదని, రొటీన్‌లో భాగంగానే జరిగిందని పేర్కొన్నారు. మినిట్‌మ్యాన్ -3లో అత్యంత శక్తిమంతమైన మార్క్-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. గతంలో పలుమార్లు దీని శక్తి సామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. గతేడాది నవంబర్లో ట్రంప్ విజయానికి ముందు కూడా ఒకసారి పరీక్షించారు. వాస్తవానికి మినిట్‌మ్యాన్ క్షిపణి 1970ల నాటిది. దీనిని సెంటెనిల్ సిస్టమ్‌తో భర్తీ చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ, మినిట్‌మ్యాన్ -3 మాత్రం అమెరికా వాయుసేన అత్యంత నమ్మకమైన క్షిపణిగా భావిస్తోంది.

## కోడలికి కోట్లిచ్చిన మామ

**రూ.2,200 కోట్ల ఖరీదైన కానుకలు అందుకున్న కేతీ చుయి**

హాంకాంగ్ నటి, సామాజిక కార్యకర్త కేతీ చుయి తన మామయ్య నుంచి వేలకోట్ల రూపాయల ఖరీదైన కానుకలు అందుకున్నారు. మొత్తంగా వాటి విలువ 257మిలియన్ డాలర్లుగా అంచనా. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 2,209కోట్లు. ఈమేరకు అంతర్జాతీయ మీడియాలో అనేక కథనాలు వచ్చాయి.

హాంకాంగ్ అత్యంత సంపన్నుల్లో రెండో వ్యక్తి లీ షావ్‌కి. రియల్ ఎస్టేట్ టైకూన్ అయిన ఆయన్ను ఆసియా వారెన్ బఫెట్‌గా పిలిచేవారు. హెండ ర్సన్ ల్యాండ్ డెవలప్మెంట్ సంస్థలో మెజార్టీ వాటాదారు. ఈ ఏడాది మార్చి 17న ఆయన మరణించారు. అప్పుడు ఆయన వయసు 97 ఏళ్లు. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. ఆ సమయంలో ఆయనకు 29.2 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తిపాస్తులున్నాయి. లీ షావికీ ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తె లు. పెద్దకుమారుడు పీటర్‌కు ముగ్గురు సంతానం కాగా.. వారంతా సరోగసీ ద్వారా జన్మించినట్టు సమాచారం. చిన్నకుమారుడు మార్టిన్ లీ సతీమణే కేతీ చుయి. ఆమె ఒక నటి. మార్టిన్‌తో 2006లో వివాహం జరిగింది. ఆమెకు నలుగురు సంతానం. పెళ్లికి ముందువరకు నటిగా ఉన్న ఆమె.. ఆ తర్వాత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మరింత గుర్తింపు పొందారు. వితరణలో ఒక మార్గదర్శిగా నిలిచారు. ఆమె సేవలకుగానూ అనేక అవార్డులు వరించాయి.

లీ షావ్‌కి మరణించే వరకు కోడలికి అనేక బహుమతులు ఇచ్చారు. మొత్తంగా 257 మిలియన్ డాలర్ల విలువైన కానుకలు ఇచ్చినట్లు అంచనా, వాటిలో ఒక యాచ్, ఒక విలాస భవనం, ఆమె నలుగురు పిల్లల చదువు కోసం ఎడ్యుకేషన్ ఫండ్, మిలియన్ల డాలర్ల విలువైన భూమి ఇచ్చినట్టు తెలిసింది. ఆమె బిడ్డకు జన్మనిచ్చిన ప్రతిసారి విలువైన కానుకలు అందించేవారట. 2015లో ఆమె చివరి బిడ్డ జన్మించిన సమయంలో తన ఉద్యోగులకు భారీ నగదును లీ షావ్‌కి బహుమతిగా ఇవ్వడం విశేషం. దాంతో ఆమె పేరు స్థానిక మీడియాలో 'హండ్రెడ్ బిలియన్ డాటర్-ఇన్-లా'గా మారుమోగిపోయింది.

## అవామీ లీగ్‌పై నిషేధం

**మండిపడిన మాజీ ప్రధాని హసీనా**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌పార్టీపై మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించడంపై ప్రపంచ మానవహక్కు ల పరిశీలనసంస్థ మండి పడింది. కక్షపూరితం గానే ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్టు ఆరోపిం చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం షేక్ హసీనా అభిమానులు,పార్టీ మద్దతుదారుల హక్కులను కాలరాస్తుందని తెలిపింది. "అవామీ లీగ్ మద్దతుదారులను ఏకపక్షంగా లక్ష్యంగా చేసుకుంటూ తాత్కాలిక ప్రభుత్వం జవాబుదారీ తనంలో విఫలమైంది" అని హెచ్‌ఆర్‌డబ్ల్యు పేర్కొంది. అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధి స్తున్నట్లు మే 12న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిన సంగతి తెలిసిందే. 2009నాటి ఉగ్రవాద వ్యతిరేక చట్టాన్ని సవరించడం ద్వారా ఈ నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఆనాటి చట్టంలో ఏసంస్థనూ నిషేధించే ఏర్పాట్లు లేవు. దాన్ని సవరించడం ద్వారా అవామీ లీగ్, దాని అనుబంధ, సోదర సంస్థలన్నింటినీ నిషేధించ డానికి మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం వీలు కల్పించుకుంది.



ఇంగ్లాండ్ పర్యటనకు భారత అండర్-19 జట్టు ప్రకటన

## కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే, వైభవ్‌కు చోటు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అద్భుతంగా రాణించిన యువ భారత క్రికెటర్లకు పెద్ద బహుమతి లభించింది. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే అండర్–19 జట్టును బీసీసీఐ జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. 5 వన్డే మ్యాచ్‌లు, 2 మల్టీ-డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. ఈ 16 మందిలో ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు కూడా ఎంపికయ్యారు. ఈ అండర్–19 జట్టుకు సీఎస్కే జట్టు తరపున అద్భుతంగా ఆడిన యువ ఆటగాడు ఆయుష్ మాత్రే జట్టుకు కెప్టెన్ కాగా.. జట్టులో వైభవ్ సూర్యవంశీ కూడా ఉన్నారు. జూన్ 24 నుంచి జులై 23 వరకు సుదీర్ఘ కాలం పాటు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది.

ఆయుష్ మాత్రే కెప్టెన్ అయితే, అభిజ్ఞాన్ కుందు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. ఈ జట్టులో రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి కూడా చోటుదక్కింది. ఈ జట్టులో విహాన్ మల్హోత్రా, మౌల్యారాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, హర్‌వన్ష్ సింగ్(వికెట్ కీపర్) కూడా ఉన్నారు. వారితో పాటు ఆర్ఎస్ అంబరీష్, కనిష్కా చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధజిత్ గుహా, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జీత్ సింగ్ కూడా ఉన్నారు. కొంత మంది ఆటగాళ్లను స్టాండ్‌బైలో ఉంచారు. ఈ క్రమంలో అందరి దృష్టి ఆయుష్ మాత్రే, వైభవ్ సూర్యవంశీల ఆటతీరుపైనే ఉండనుంది. ఐపీఎల్ లో అదరగొట్టిన ఈ యువ ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ఎలా రాణిస్తారనేది ఆసక్తికరగా మారింది. ఐపీఎల్ లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మొత్తంగా 7 మ్యాచ్‌లు ఆడి 252 పరుగులు సాధించాడు. ఆయుష్ మాత్రే సీఎస్కే తరపున ఓపెనర్ గా బరిలోకి దిగి 6 మ్యాచ్‌లు ఆడి 206 పరుగులు పూర్తి చేసుకున్నాడు.

**ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత అండర్-19 జట్టు**

*ఆయుష్ మాత్రే(కెప్టెన్)*
*వైభవ్ సూర్యవంశీ*
*విహాన్ మల్హోత్రా*
*మౌల్యరాజ్ సింగ్ చావ్డా*
*రాహుల్ కుమార్*
*అభిజ్ఞాన్ కుందు(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్)*
*హర్‌వన్ష్ సింగ్ (వికెట్ కీపర్)*
*ఆర్ఎస్ అంబరీష్*
*కనిష్క చౌహాన్*
*ఖిలాన్ పటేల్*
*హెనిల్ పటేల్*
*యుధజిత్ గుహా*
*ప్రణవ్ రాఘవేంద్ర*
*మహమ్మద్ ఇనాన్*
*ఆదిత్య రానా*
*అన్మోల్జిత్ సింగ్*

***ఇంగ్లాండ్ పర్యటన కోసం స్టాండ్‌బై ప్లేయర్లు వీరే..***

*నమన్ పుష్పక్*
*డి.దీపేష్*
*వేదాంత్ త్రివేది*
*వికల్ప్ తివారీ*
*అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్)*

***భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ అండర్-19 షెడ్యూల్***

*జూన్ 24 -50 ఓవర్ల వార్మప్ మ్యాచ్ -లోబోరో యూనివర్సిటీ*
*జూన్ 27 - తొలివన్డే -హోవ్*
*జూన్ 30 - రెండోవన్డే -నార్తాంప్టన్*
*జులై 2 - మూడో వన్డే -నార్తాంప్టన్*
*జులై 5 - నాలుగో వన్డే -వోర్సెస్టర్*
*జులై 7 - ఐదో వన్డే -వోర్సెస్టర్*
*జులై 12 -తొలి మల్టీడే మ్యాచ్- బెకింగ్‌హామ్*
*జులై 20- రెండో మల్టీడే మ్యాచ్- చెమ్స్‌ఫోర్డ్*

# జీటీ ఎక్స్‌ప్రెస్‌కు లక్నో బ్రేక్

- **సొంత గడ్డపై 33 పరుగుల తేడాతో ఓడిన గుజరాత్ టైటాన్స్**
- **మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ ఊచకోత**
- **235 పరుగుల భారీ స్కోరు చేసిన లక్నో**
- **ఛేదనలో 206 పరుగులకే పరిమితమైన గిల్ సేన**





ఐపీఎల్ 2025లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరును సాధించింది. లక్నో బ్యాటర్లు మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ చెలరేగడంతో 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేయగలిగింది. మిచెల్ మార్ష్ అద్భుతమైన సెంచరీతో రెచ్చిపోయాడు. 56 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో మిచెల్ మార్ష్ 64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సులతో 117 పరుగులు చేసి ఔటయ్యాడు. నికోలస్ పూరన్ తన మెరుపు అర్ధశతకంతో విరుచుకుపడ్డాడు. పూరన్ 27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులతో 56 పరుగులతో అజేయంగా నిలిచాడు. మార్ష్, పూరన్ రెండో వికెట్‌కు 121 పరుగుల పార్టనర్‌షిప్ నెలకొల్పారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయి కిశోర్ తలో వికెట్ తీశారు.

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ మిచెల్ మార్ష్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. మార్ష్ ప్రారంభం నుంచే దూకుడుగా కనిపించాడు. టేబుల్-టాపర్ బౌలర్లను కూడా ఊచకోత కోశాడు. గుజరాత్ బౌలర్లందరూ మార్ష్ ముందు నిస్సహాయంగా కనిపించారు. మిచెల్ మార్ష్ రషీద్ ఖాన్ వేసిన ఒక ఓవర్లోనే 25 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో మార్ష్‌కి ఇది తొలి సెంచరీ.

**మార్ష్ విధ్వంసం**

టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్‌క్రమ్‌లు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. మార్ష్, మార్‌క్రమ్ తొలి వికెట్‌కు 9.5 ఓవర్లలో 91 పరుగులు జోడించారు. మార్ష్ మరింత దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నట్లు కనిపించాడు. ఈ సమయంలో మిచెల్ మార్ష్ 32 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తన అర్ధ సెంచరీ తర్వాత మార్ష్ తన సెంచరీని చేరుకోవడానికి కేవలం 24 బంతులను ఎదుర్కొన్నాడు. అర్షద్ ఖాన్ వేసిన 16.5 ఓవర్ కు ఫోర్ బాదిన తర్వాత బంతికి సింగిల్ తీసి మూడంకెల స్కోరును అందుకున్నాడు. 56 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. మార్ష్ తన సెంచరీని చేరుకోవడానికి 10 ఫోర్లు, 6 అద్భుతమైన సిక్సర్లతో కొట్టాడు.

**రషీద్ వేసిన ఓవర్లో 25 పరుగులు**

మరోవైపు ఐపీఎల్ చరిత్రలో విజయవంతమైన బౌలర్లలో ఒకరైన రషీద్ ఖాన్ ఈ సీజన్ లో తేలిపోతున్నాడు. ఇవాళ లక్నో బ్యాటర్ మిచెల్ మార్ష్ రషీద్ ఖాన్ వేసిన బౌలింగ్ ను ఊచకోత కోశాడు. ఒకే ఓవర్లో 25 పరుగులు చేశాడు. గుజరాత్ తరపున ఇన్నింగ్స్ 12వ ఓవర్ వేసిన రషీద్ ఖాన్‌పై మిచెల్ వరుసగా ఐదు బంతుల్లో బౌండరీలు బాదాడు. మార్ష్ తన ఓవర్లో మొత్తం 25 పరుగులు చేశాడు. అందులో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు, ఒక సింగిల్ ఉన్నాయి. ఒకే ఓవర్లో వరుసగా 6,4,6,4,4,1 బాదాడు. రషీద్ ఖాన్ పై ఇంతకు ముందు ఏ బ్యాట్స్ మాన్ కూడా ఇంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడలేదు.

# చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా..

*ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా..!*




ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికసార్లు 3 వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం ముంబై వేదికగా జరిగిన నాకౌట్ తరహా మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడు వికెట్లతో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో బుమ్రాకు ఇది 25వ మూడు వికెట్ల ఘనత. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో బుమ్రా, చాహల్ మాత్రమే 20 సార్లకు పైగా మూడు వికెట్లు పడగొట్టారు. చాహల్ 22 సార్లు మూడు వికెట్లు తీసాడు.

ఈ జాబితాలో బుమ్రా(25), చాహల్(22), తర్వాత లసిత్ మలింగా(19), రవీంద్ర జడేజా(17), అమిత్ మిశ్రా(17), సునీల్ నరైన్(17), హర్షల్ పటేల్(17) ఉన్నారు. ఈ సీజన్ ఆరంభంలోనే బుమ్రా.. ముంబై తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అతను లసిత్ మలింగా రికార్డ్‌ను అధిగమించాడు. బుమ్రా ఇప్పటి వరకు 181 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లోనే అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మూడో పేసర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 9 మ్యాచ్‌లు ఆడి 16 వికెట్లు పడగొట్టాడు.

ఈ మ్యాచ్‌లో 59 పరుగుల తేడాతో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 73 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. నమన్ ధీర్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముఖేష్ కుమార్(2/48) రెండు వికెట్లు తీయగా.. దుష్మంత చమీరా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. చివరి 2 ఓవర్లలో ముంబై 48 పరుగులు చేయడం గమనార్హం. 19వ ఓవర్ వేసిన ముఖేష్ కుమార్ 27 పరుగులిచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచాడు.

అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. సమీర్ రిజ్వీ(35 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 39), విప్రజ్ నిగమ్(11 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో మిచెల్ సాంట్నర్(3/11), జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడేసి వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు.

## కేన్స్‌కు వెళ్లిన 'విశ్వంభర'

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ప్రెస్టీజియస్ చిత్రం 'విశ్వంభర' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారో తెలిసిందే. దర్శకుడు వశిష్ఠ మల్లిడి డైరెక్ట్ చేస్తున్న సోషియో ఫాంటసీ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. ఇక సినిమాతో బాక్సాఫీస్ దగ్గర మెగాస్టార్ సరికొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో చిత్రం రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. అయితే, తాజాగా ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్టేజీపై నిలబెట్టారు చిత్ర నిర్మాత విక్రమ్‌రెడ్డి. కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో 'విశ్వంభర' చిత్ర ప్రమోషన్స్‌ను వేరే లెవెల్‌లో చేస్తున్నారు. తాజాగా ఆయన ఈ చిత్రానికి సంబంధించి 'విశ్వంభర పుస్తకం' ప్రపంచం ముందుకు తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

ఇంతకీ ఈ విశ్వంభర పుస్తకం ఏమిటి..? ఈ పుస్తకంలో ఏముంది..? అని అభిమానులతో పాటు సినీ సర్కిల్స్ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ పుస్తకంలో ఏముందనే విషయాన్ని త్వరలోనే రివీల్ చేయబోతున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. ఇక ఈ సినిమా లో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలో అనౌన్స్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.




## బ్లో అప్



మానస వర్మిణి



## 'హైందవ'తో ఇండస్ట్రీ షేక్ అట

యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'భైరవం' మే 30న రిలీజ్‌కి రెడీ అయింది. విజయ్ కనకమేడల డైరెక్ట్ చేసిన సినిమాలో మంచు మనోజ్, నారా రోహిత్ కూడా నటిస్తున్నారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌లో బెల్లంకొండ శ్రీనివాస్ పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన సినిమాతో ఇండియాను షేక్ చేస్తానని చెబుతున్నాడు ఈ హీరో. అయితే తాను చేయబోయే నెక్స్ట్ చిత్రం 'హైందవ' గురించి ఆయన ఈ కామెంట్ చేశాడు. లుధీర్ బైరెడ్డి అనే డైరెక్టర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా హైస్టాండర్డ్స్‌లో ఉంటుందని.. దశావతారాల చుట్టూ సినిమా నడుస్తుందని.. ఈ సినిమా తన కెరీర్‌కి గేమ్ ఛేంజర్ అవుతుందని ఆయన అన్నాడు. తన నెక్స్ట్ మూవీపై బెల్లంకొండ శ్రీనివాస్ ఇంత కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం. మరి భైరవం మూవీతో ఈ హీరో ఎలాంటి హిట్ అందుకుంటాడో చూడాలి.

## థగ్ లైఫ్ ఎంపిక కమల్‌దే

యూనివర్సల్ హీరో కమల్ హాసన్, లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలిసి ఓ సినిమా చేశారు. 'థగ్ లైఫ్' సినిమాతో వీరిద్దరూ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌పై కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను దర్శకుడు మణిరత్నం పంచుకున్నారు. ఈ చిత్రానికి చాలా టైటిల్స్ పరిశీలించామని, అయితే 'థగ్ లైఫ్' అనే టైటిల్‌ని కమల్ స్వయంగా ప్రకటించారని.. ఈ టైటిల్ అందరికీ నచ్చడంతో దీన్నే ఫిక్స్ చేశామని ఆయన తెలిపారు. ఈ సినిమాలో శింబు, త్రిష, అశోక్ సెల్వన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా జూన్ 5న గ్రాండ్ రిలీజ్ కానుంది.



## ఇక మొదలెడదాం..

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న సినిమా అప్డేట్స్ కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా వారికి గుడ్‌న్యూస్ చెప్పింది టీమ్. త్వరలోనే షూటింగ్ పునఃప్రారంభం కానున్నట్లు తెలిపింది. "పవన్‌కు సంబంధించిన బెస్ట్ పాత్రను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధం కండి. ఉస్తాద్ భగత్‌సింగ్ చాలా సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. మరిన్ని అప్డేట్స్ కోసం వేచి ఉండండి" అంటూ పోస్టర్ విడుదల చేసింది. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు అర్థం వచ్చేలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీన్ని షేర్ చేసిన హరీశ్ శంకర్.. 'ఇక మొదలెడదాం..' అని క్యాప్షన్ పెట్టారు.

పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండడంతో కొన్ని నెలలు సినిమా షూటింగ్‌లకు విరామం ఇచ్చారు. ఇటీవలే తిరిగి షూటింగులో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'హరిహర వీరమల్లు'ను పూర్తి చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్‌లో అడుగుపెట్టనున్నారు. దీంతో ఆయన అభిమానులు సంబర పడుతున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





## ఆగంతకుడు.. దొరికేశాడు!

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నివాసంలోకి ఓ వ్యక్తి చొరబడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు రెండు రోజుల క్రితం జితేంద్ర కుమార్ సింగ్ అనే వ్యక్తి గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించాడని.. తాము అదుపులోకి తీసుకున్నామని తాజాగా పోలీసులు తెలిపారు. తాను సల్మాన్‌ను కలిసేందుకు ఇంట్లోకి వెళ్లాలనుకున్నానని విచారణలో అతడు చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విషయంపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. "ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో సల్మాన్ ఇంటిముందు అనుమానాస్పదంగా తిరుగుతున్న జితేంద్రను భద్రతా సిబ్బంది గుర్తించి అతడిని అక్కడినుంచి వెళ్లిపోవాలని తెలిపింది.

దీంతో ఆగ్రహానికి గురైన అతడు తన ఫోన్‌ను విసిరేశాడు. అదేరోజు సాయంత్రం మరోసారి సల్మాన్ ఇంటి వద్ద కనిపించాడు. గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో ఉంటోన్న మరో వ్యక్తి కారు వెనక నక్కి లోపలికి ప్రవేశించాడు. అదే సమయంలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ అతడిని అడ్డుకుంది. బాంద్రా పోలీసులకు సమాచారం అందించింది. మేము అతడిని అదుపులోకి తీసుకొని విచారించాం. తాను ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చానని.. సల్మాన్‌ను కలవాలనుకుంటున్నానని చెప్పాడు. పోలీసులు అనుమతించకపోవడంతోనే తాను కారు వెనక నక్కి లోపలికి వెళ్లానని చెప్పాడు" అని పోలీసులు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెప్పారు.

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి సల్మాన్‌కు కొంతకాలంగా బెదిరింపులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. గతేడాది సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. దానికంటే ముందు పన్వేల్ ఫామ్ హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. ఇటీవల సల్మాన్‌కు బెదిరింపులు ఎక్కువైన నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీని నియమించింది. భారీ భద్రత నడుమ ఆయన సినిమా షూటింగ్స్, ప్రమోషన్స్, ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.